


# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 11 జూలై 2021 సంపుటి : 02 సంచిక :349 పేజీలు : 4 వెల : రూ 3-00


## కరోనాను జయించే దిశగా పంచ సూత్ర ప్రణాళిక

-ఉపరాష్ట్రపతి సూచన

హైదరాబాద్: కరోనా మహమ్మారిని జయించే దిశగా ప్రతి ఒక్కరూ పంచ సూత్ర ప్రణాళికను అనుసరించాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సూచించారు. ఈ ప్రణాళికతో భవిష్యత్తులో ఎదురయ్యే మహమ్మారులను సైతం సమర్థవంతంగా ఎదుర్కొనగలమని ఆయన పేర్కొన్నారు. కరోనాపై వస్తున్న అపోహలు, పుకార్లను విశ్వసించడం ద్వారా ఆందోళనే తప్ప సమస్యకు పరిష్కారం దొరకదన్నారు.కరోనా నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలు, వివిధ నేపథ్యాలకు చెందిన 80 మంది రచయితల కథలను వంశీ ఆర్ట్స్ థియేటర్ రూపొందించిన 'కొత్త (కరోనా) కథలువ పుస్తకాన్ని శనివారం హైదరాబాద్‌లో ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కరోనాను ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన పంచసూత్రాలను ఉపరాష్ట్రపతి ప్రతిపాదించారు. మొదటగా కోవిడ్ ఎదుర్కొనే దిశలో శారీరక శ్రమ, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అవసరం అన్న ఆయన, చైతన్యరహిత జీవన విధానం కారణంగా కొత్త సమస్యలు పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో వ్యాయామం, నడక, యోగ లాంటి వాటికి రోజూ కొంత సమయం కేటాయించాలని సూచించారు.రెండో అంశంగా మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడానికి, మానసిక సంతులనానికి ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవాల్సిన అవసరాన్ని ఉపరాష్ట్రపతి సూచించారు. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.మూడో అంశంగా అత్యంత కీలకమైన అంశంగా భారతీయ ఆహారపు అలవాట్లను ఆయన ప్రస్తావించారు. మన దేశంలోని వాతావరణ మార్పులకు అనుగుణంగా మన పెద్దలు ఆహారాన్ని సూచిస్తూ వచ్చారని, వ్యర్థమైన జంక్‌ఫుడ్ మీద గాక సంతులన, పోషకాహారం మీద ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని ఉపరాష్ట్రపతి సూచించారు.వ్యక్తిగత పరిశుభ్రత, జాగ్రత్తలు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా సురక్షిత దూరాన్ని పాటించడం, మాస్క్ లను ధరించడం, తరచూ చేతులను శుభ్రపరచుకోవడం వంటి వాటిని నాలుగో అంశంగా ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. టీకా వేయించుకోవడం తప్పనిసరి అని, ఆ తర్వాత కూడా మాస్క్ ధరించడంతోపాటు సురక్షిత దూరాన్ని పాటిస్తూనే ఉండాలన్నారు.ఐదో అంశంగా ప్రకృతిని ప్రేమించడం ప్రకృతితో మమేకమై జీవించడంగా ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు. ఏసీ గదుల్లో కాకుండా.. వీలైనంత ఎక్కువగా గాలి, వెలుతురు ధారాళంగా ఉండే ప్రదేశాల్లో ఉండడానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ ఐదు అంశాలను పాటిస్తూనే భయాన్ని వీడి ప్రతి ఒక్కరూ ఇతరులకు సాయం చేసే దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించిన ఆయన, జాగ్రత్త పడడమే తప్ప, పుకార్లు, భయాలతో ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. అభివృద్ధి చెందామని చెప్పుకుంటున్న అనేక దేశాలు కరోనా బారిన పడి విలవిల్లాడిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ప్రారంభంలో ఆందోళనకు గురయినా వెంటనే తేరుకుని ప్రభుత్వాలు, ప్రజల భాగస్వామ్యంతో ఈ మహమ్మారితో పోరాటం చేయడంలో ముందు వరుసలో ఉందన్నారు.మన శాస్త్రవేత్తలు, పరిశోధనకారుల కృషితో టీకాను తయారు చేసి మన ప్రజలకే కాకుండా, విదేశాలకు సైతం అందిస్తూ.. మన జీవన విధానమైన 'వసుధైవ కుటుంబకంవ స్ఫూర్తిని మరోసారి ప్రపం చానికి చాటిచెప్పామన్నారు. ప్రపంచంలో అతిపెద్ద టీకాకారణ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ టీకా తీసుకునే విధంగా చొరవతీసుకోవాలని యువతకు ఉపరాష్ట్రపతి సూచించారు.ప్రజల్లో టీకాకరణపై ఉన్న అపోహలను తొలగించడం ద్వారా టీకాకరణను ఓ ప్రజాఉద్యమంగా రూపుదిద్దడంలో ప్రతి భారతీయుడు తనవంతు బాధ్యతను పోషించాలన్నారు.కరోనా కొత్తకథల్లో భాగస్వాములైన రచయితలందరినీ ఉపరాష్ట్రపతి అభినందించారు. కొత్త అనుభవాలనుంచి పుట్టిన కథలు ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఈ పుస్తకాన్ని గానగంధర్వుడు శ్రీ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రమణ్యంకు అంకితమివవ్వడాన్ని, ముఖచిత్రంగా ఎస్పీబీ చిత్రాన్ని ప్రచురించడం పట్ల ఉపరాష్ట్రపతి పుస్తక ప్రచురణకర్తలను ప్రత్యేకంగా అభినందించారు.బాలసుబ్రమణ్యం జీవితం తెలుగు సినిమా సంగీత చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిపోతుందన్న ఆయన, తెలుగు సంగీతానికి ఘంటసాల, బాలు ద్వయం స్వర్ణయుగం తీసుకొచ్చారని గుర్తుచేశారు. వీరిద్దరూ తెలుగు పాటకు పట్టాభిషేకం చేసి, ప్రేక్షక హృదయ సింహాసనంపై కూర్చోబెట్టారన్నారు. ఐదున్నర దశాబ్దాలపాటు తన గానామృతంతో సంగీతాభిమానులను అలరించిన బాలసుబ్రమణ్యం కరోనా కారణంగా ఈ లోకాన్ని విడిచి వెళ్ళడం అత్యంత విచారకరమన్న ఉపరాష్ట్రపతి ఈ వేదిక ద్వారా మరోసారి బాలు స్మృతికి నివాళులు అర్పించారు.జీవితంలోని ఒకానొక మహత్తర సత్యాన్ని అద్భుత శిల్పనైపుణ్యంతో కళ్ళకు కట్టినట్లు చూపించి, హృదయాన్ని ఒక మహత్తరమైన అనుభూతితో నింపి, పదే పదే చదవాలనిపింపజేసేది గొప్ప కథ అన్ పోరంకి దక్షిణామూర్తి గారి మాటలను ఈ సందర్భంగా గుర్తుచేసిన ఉపరాష్ట్రపతి, ఎన్నో మంచి కథలను తెలుగు వారికి మరింత చేరువ చేసేందుకు ప్రయత్నం చేసిన కాళీపట్నం రామారావుని స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ ఏడాది జూన్ 4న కాళీపట్నం రామారావు అంతకు ముందు ఫిబ్రవరి 6న పోరంకి దక్షిణామూర్తి పరమపదించారన్న ఉపరాష్ట్రపతి వారిద్దరి స్మృతికి ఈ వేదిక ద్వారా నివాళులు అర్పించారు.మాతృభాష మాధుర్యాన్ని గుర్తుచేస్తూ ప్రతి భారతీయుడు తమ మాతృభాషలను కాపాడుకునేందుకు కృషిచేయాలన్నారు. ఇందుకోసం కూడా ఉపరాష్ట్రపతి పంచసూత్ర ప్రణాళికలను ప్రతిపాదించారు. 1. వీటిలో



మొదటిది ప్రాథమిక విద్య మాతృభాషలో అందేలా చూడటం.2. పరిపాలనా భాషగా మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వడం.3. న్యాయస్థానాల కార్యకలాపాలు సైతం మాతృభాషలోనే సాగాలి. తీర్పులు తల్లిభాషలోనే ఇవ్వాలి.4. ఉన్నతవిద్య, సాంకేతిక విద్యల్లో స్వదేశీ భాషల వినియోగం క్రమంగా పెరగాలి.5. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళలో, తమ కుటుంబ సభ్యులతో మాతృభాషలోనే మాట్లాడేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. అని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. అమెరికాలో నివసిస్తున్నప్పటికీ అమ్మభాషను మరచిపోకుండా మాతృభూమితో మమేకమవుతూ ఈ కొత్త కథలు పుస్తకంలో తెలుగు కథలతో ఆకట్టుకున్న ప్రవాసాంధ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మన సంస్కృతి సంప్రదాయాలు, పండుగలను ముందు తరాలకు అందించేందుకు సృజనాత్మక మార్గాలను అన్వేషించి, వాటిని అక్షరబద్ధం చేసి ముందుతరాలను ప్రేరేపించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిమీదా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, అమెరికాకు చెందిన గుండె వైద్య నిపుణులు, ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, వంశీ ఆర్ట్స్ థియేటర్ వ్యవస్థాపక అధ్యక్షులు వంశీరామరాజు, అధ్యక్షురాలు డా. తెన్నేటి సుధాదేవి, ప్రముఖ రచయితలు యండమూరి వీరేంద్రనాథ్, అంపశయ్య నవీన్, భువన చంద్ర సహా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన రచయితలు అంతర్జాల వేదిక ద్వారా పాల్గొన్నారు.

## కోవాగ్జిన్ డేటాను సమీక్షిస్తున్నాం: సౌమ్యా స్వామినాథన్




న్యూఢిల్లీ : భారత్ బయోటెక్‌కు చెందిన కోవాగ్జిన్ టీకాకు త్వరలో ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతి దక్కనున్నది. అత్యవసర వినియోగ జాబితాలో కోవాగ్జిన్‌ను చేర్చేందుకు డబ్ల్యూహెచ్‌వో సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇంకా 4 నుంచి ఆరు వారాల్లోగా లేదా ఆగస్టు తొలి వారంలో కోవాగ్జిన్ టీకాపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తన నిర్ణయాన్ని వెల్లడించనున్నది. తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉన్న భారత్ బయోటెక్ సంస్థ ఇప్పుడిప్పుడే కోవాగ్జిన్‌కు సంబంధించిన డేటాను తన పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తోందని, ఆ డేటాను సమీక్షిస్తున్నామని డబ్ల్యూహెచ్‌వో చీఫ్ సైంటిస్ట్ సౌమ్యా స్వామినాథన్ తెలిపారు. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ వెబినార్‌లో ఆమె దీని గురించి మాట్లాడారు.డబ్ల్యూహెచ్‌వో మార్గదర్శకాల ప్రకారం .. ఎమర్జెన్సీ అనుమతి జాబితా కోసం వ్యాక్సిన్ స్టడీ చేస్తున్నట్లు సౌమ్య తెలిపారు. కొత్త ఉత్పత్తులు లేదా లైసెన్సు లేనటువంటి ఉత్పత్తుల వినియోగం కోసం అత్యవసర అనుమతి విధానాలను పాటిస్తుంటారు. అయితే వ్యాక్సిన్ల విషయంలో మూడవ దశ ట్రయల్స్ పూర్తి కావాలని, దానికి సంబంధించిన డేటా వచ్చిన తర్వాత నిపుణుల సలహా మండలి నిర్ణయం తీసుకుంటుందని స్వామినాథన్ తెలిపారు. డేటా సంపూర్ణంగా ఉండాలని, వ్యాక్సిన్ రక్షణ, సామర్థం, ఉత్పత్తి నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తారన్నారు. భారత్ బయోటెక్ సంస్థ తన డేటాను ప్రజెంట్ చేసిందని, మరో నాలుగు నుంచి ఆరు వారాల్లోగా ఎమర్జెన్సీ వాడకం జాబితాలో కోవాగ్జిన్ చేరుతుందని సౌమ్య వెల్లడించారు.

## జవాన్ జస్వంత్ మరణం బాధాకరం: హోంమంత్రి



గుంటూరు: అతి చిన్న వయసులోనే వీర జవాన్ జస్వంత్ రెడ్డి మరణించటం బాధాకరమని హోంమంత్రి సుచరిత అన్నారు. శనివారం ఉదయం జశ్వంత్ రెడ్డి భౌతికకాయానికి హోంమంత్రి సుచరిత నివాళులర్పించారు. అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం తన ప్రాణాలు కోల్పోయిన జస్వంత్ త్యాగం మరువలేనిదన్నారు. దేశం కోసం బిడ్డ ప్రాణాలు ఇచ్చిన ఆ తల్లిదండ్రుల జన్మ చరితార్థమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున జస్వంత్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తమ్ముళ్ల కోసం జస్వంత్ నిరంతరం ఆలోచించేవాడని...వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంపై ముఖ్యమంత్రితో మాట్లాడాతామన్నారు. జస్వంత్ వంటి సైనికుల బలిదానాల వల్లే మనం క్షేమంగా ఉన్నామని హోంమంత్రి సుచరిత అన్నారు. హోంమంత్రి సుచరితతో పాటు డిప్యూటీ స్పీకర్ కొన రఘుపతి, కలెక్టర్ వివేక్ యాదవ్, ఎస్పీ విశాల్ గున్ని.... వీర జవాన్ జస్వంత్ భౌతికకాయానికి నివాళులర్పించారు.

## ఏపీలో కొత్తగా 2,925 కరోనా కేసులు

అమరావతి: రాష్ట్రంలో గడిచిన 24 గంటల్లో కొత్తగా 2,925 కరోనా కేసులు నమోదు కాగా, వైరస్ ప్రభావంతో 26 మంది మృతి చెందారు. తాజాగా 3,937 మంది కరోనా బాధితులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 18,75,035 మంది బాధితులు కోలుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 29,262 మంది యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఈ మహమ్మారి బారినపడి



మొత్తం 12,986 మంది ప్రాణాలు వదిలారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 2,28,94,611 టెస్టులు నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శనివారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.

## తమిళ స్మగ్లర్ అరెస్టు

తిరుపతి,5 దుంగలు సహా స్మగ్లర్ అరెస్టనాగపట్ల బీట్ పరిధి లోని దేవుడుగుడి అటవీ ప్రాంతంలో ఐదు దుంగలు తో సహా ఒక తమిళ స్మగ్లర్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతపురం రేంజ్ డిఐజి కాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డిఎస్పీ మురళీధర్ నేతృత్వంలో ఆర్ ఐ భాస్కర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ లు సురేష్, లింగాధర్, విశ్వనాథ్ ల బృందం గురువారం నుంచి నాగపట్ల బీట్ పరిధి లో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం అర్థరాత్రి సమయంలో కొంతమంది దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారిని టాస్క్ ఫోర్స్ పోలీసులు చుట్టు ముట్టారు. అయితే చీకట్లో నలుగురు పారి పోగా ఒకడు పట్టుబడ్డాడు.

## కృష్ణా జలాలపై వాస్తవంగా ఎలాంటి వివాదం లేదు

తెలంగాణ ప్రభుత్వం కేవలం రాజకీయ కోణంలో వివాదం సృష్టిస్తోంది: సజ్జల




తాడేపల్లి జూలై 10 కృష్ణా జలాలపై వాస్తవంగా ఎలాంటి వివాదం లేదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేవలం రాజకీయ కోణంలో వివాదం సృష్టిస్తోందని ఆయన విమర్శించారు. కృష్ణా జలాలు, రెండు రాష్ట్రాల వినియోగం సహా.. ఏపీ హక్కులు అంశాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శనివారం వర్చువల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి అనిల్‌కుమార్, పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. అసలు అక్రమంగా పాలమూరు రంగారెడ్డి కట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ కూడా రాయలసీమకు నీళ్ళందించాల్సిన అవసరం ఉంది, సహకరిస్తాం అన్నారని సజ్జల గుర్తు చేశారు. ఇప్పుడు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అడ్డు తగులుతున్నారని దుయ్యబట్టారు. రాయలసీమ లిఫ్ట్ ద్వారా కొత్తగా ఆయకట్టుకి నీళ్లివ్వడం లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలోనే తెలంగాణ అక్రమ ప్రాజెక్టులు కట్టిందని, ఆ రోజు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దీక్షలు చేసినా చంద్రబాబు మేల్కొనలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రైతుల హక్కుల కాపాడేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వ వైఖరిని, చంద్రబాబు చేసిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళతామని స్పష్టం చేశారు. కృష్ణా నీటి కేటాయింపులు ప్రాజెక్టుల వారిగా జరిగాయన్న సజ్జల.. ఇద్దరు ముఖ్యమంత్రులు సంతకాలు చేశారని ప్రస్తావించారు. కానీ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అడ్డగోలుగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని, నాగార్జున సాగర్ విద్యుత్ ఉత్పత్తి వలన తెలంగాణ రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ అంశాలపై అన్ని వేదికల ద్వారా పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## వైఎస్ఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది సీమ వాసులే: సోమిరెడ్డి

కడప: జగన్‌కు, వైఎస్ఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది సీమ వాసులేనని టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. సీమ వాసులను జగన్ భిక్ష మెత్తుకునేలా చేస్తున్నారని మండిపడ్డారు. నీలం సంజీవరెడ్డి ఫలితంగా శ్రీశైలం జలాశయం పూర్తయ్యిందన్నారు. సీమను సస్యశామలం చేస్తామన్న జగన్ ఇప్పుడు సీమ ప్రాజెక్టును అడ్డుకుంటుంటే నోరు పడి పోయిందా? అని ప్రశ్నించారు. సీమ వాసులను అడుక్కుతినేలా చేయొద్దని కోరుతున్నామన్నారు. కేసీఆర్ చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటే జగన్ ఏంచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీమకు జరుగుతున్న అన్యాయంపై ఎందుకు ప్రశ్నించడంలేదన్నారు. ఒక్క టీఎంసీ నీటితో పదికోట్ల 50 లక్షల మందికి తాగునీరు అందించవచ్చని సోమిరెడ్డి సూచించారు. దిండీ, పాలమూరు రంగారెడ్డి ప్రాజక్టులను ఆనాడే చంద్రబాబు వ్యతిరేకించారని గుర్తుచేశారు. అప్పట్లో అపెక్స్ కమిటీకి కూడా ఫిర్యాదు చేశామన్నారు. చంద్రబాబు ప్రజలకు రక్షణగా నిలిచారన్న విషయాన్ని గ్రహించాలన్నారు.



## పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలో జులై 14 సీఎం పర్యటన

పోలవరం పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలో జులై 14 (బుధవారం) ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనను పురస్కరించుకుని ముందస్తు ఏర్పాట్లను సమీక్షించడం జరిగిందని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్? కార్తికేయ మిశ్రా తెలిపారు.శనివారం ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పోలవరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్, పోలవరం సైట్ లలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బృందం పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇరిగేషన్, ఇతర సమన్వయ శాఖల అధికారులతో రూట్ మ్యాప్ పై చర్చించి, క్షేత్రస్థాయిలో పర్యటించి కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచనలు చేశారు. ప్రాజెక్ట్ ఇంజినీర్ ఇన్ చీఫ్ ,జిల్లా ఎస్పీలతో పోలవరం ప్రాజెక్ట్ దగ్గర భద్రత ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు .ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తోపాటు పోలవరం శాసన సభ్యులు తెల్లం బాలరాజు, జిల్లా ఎస్పీ నారాయణ్ నాయక్, పిఓ ఐటీడీఏ.. ఓ.ఆనంద్, ఇరిగేషన్ కు అధికారులు ఈఎన్సీ నారాయణరెడ్డి, పోలవరం ప్రాజెక్ట్ సి ఈ సుధాకర్ బాబు ,ఎస్ఇ నరసింహ మూర్తి ,జంగారెడ్డి గూడెం ఆర్డీవో వైవి.ప్రసన్న లక్ష్మి , మేఘా ఇంజనీరింగ్ జీఎం ముద్దు కృష్ణ ,మేనేజర్ మురళి , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

ఆదివారం 11 జూలై 2021

## మమతా బెనర్జీ కి పదవీ గండం తప్పేలా లేదు!

కరోనా? వారూ వీరూ అనే తేడా లేకుండా యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. సామాన్యుల నుంచి సంపన్నుల వరకూ ఎవరూ దీని ప్రభావం నుంచి తప్పించుకోలేకపోయారు. ఇప్పుడు దాని ప్రభావం రాజకీయ నాయకులపైనా పడుతోంది. ఎన్నికలు, ఉప ఎన్నికల నిర్వహణకు సంబంధించి మద్రాస్ హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘానికి తలంటిన నేపథ్యంలో నిర్వాచన్ సదన్ పెద్దలు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఉప ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేనందున ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి తీర్థసింగ్ రావత్ అనివార్యంగా రాజీనామా చేయాల్సి వచ్చింది. ఘర్వాల్ ఎంపీ అయిన సింగ్ ఈ ఏడాది మార్చి 21న సీఎంగా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో శాసనమండలి లేదు. దీంతో అనివార్యంగా ఆయన సెప్టెంబరులోగా అసెంబ్లీకి ఎన్నికవ్వాల్సి ఉంది. అందుకు ఎన్నికల సంఘం ససేమిరా అనడంతో బీజేపీ అధిష్టానం ఆయన స్థానంలో పుష్కర్ సింగ్ ధామిని పదవిలో కూర్చోబెట్టింది. ఇప్పుడు తూర్పు రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీకి సైతం ఈ ప్రమాదం తప్పేటట్లు కనపడటం లేదు. మొన్నటి ఎన్నికల్లో ఆమె నందిగ్రాం నుంచి పోటీ చేసి ఒకప్పటి తన కుడిభుజం, ప్రస్తుత ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు సువెందు అధికారిలో చేతిలో ఓడిపోయారు. ఒంటిచేత్తో పార్టీని గెలిపించిన మమత బెనర్జీకి స్వయంగా ఓడిపోవడం జీర్ణించుకోలేని విషయమే. అయినప్పటికి రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకు ఆమె మే 4న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆరు నెలల్లోగా అంటే నవంబరు 4లోగా ఆమె చట్టసభకు ఎన్నికవ్వాలి. బెంగాల్లో శాసనమండలి లేదు. దీంతో ఏదో ఒక అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేయాలని మమత బెనర్జీ తలచారు. ఖాళీగా ఉన్న తన సొంత సీటైన భవానీపూర్ నుంచి పోటీ చేయాలన్నది దీదీ ఆలోచన. కానీ ఎన్నికల సంఘం కరోనా కారణంగా ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో లేదు. బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరాఖండ్ లోనే ఉప ఎన్నికలకు ముందుకు రాని ఎన్నికల సంఘం బెంగాల్లో కనీసం అలాంటి ఆలోచనే చేయలేకపోతోంది. ఉత్తరాఖండ్ లోనే ప్రధాని మోదీ పలుకుబడి పని చేయలేదు. అలాంటిది మోదీ బద్ధ విరోధి అయిన మమత బెనర్జీ కోసం ఎన్నికల సంఘం ఉప ఎన్నికలు నిర్వహించే సాహసం చేస్తుందనుకోలేం. ఈ పరిస్థితి మమత బెనర్జీకి ముందు నుయ్యి వెనక గొయ్యిలా ఉంది. ఏం చేయాలో ఆమెకు పాలుపోవడం లేదు. కరోనా మూడో వేవ్ వస్తుందన్న వైద్య నిపుణుల హెచ్చరికలు మమత బెనర్జీని మరింత కంగారు పెట్టిస్తున్నాయి. తన ముందున్న ప్రత్యమ్నాయాలపై ఆమె రాజ్యాంగ, న్యాయ నిపుణులతో చర్చిస్తున్నారు. గతంలో కొన్ని రాష్ట్రాల్లో చట్టసభల్లో సభ్యులు కానప్పటికి కొందరు మంత్రి పదవులు చేపట్టారు. గడువులోగా చట్టసభలకు ఎన్నిక కాలేకపోవడంతో వారు ఆరు నెలలకు ముందే రాజీనామా చేశారు. మళ్లీ ప్రమాణ స్వీకారం చేయడం ద్వారా మరో ఆరు నెలలు నెట్టుకొచ్చారు. అలాంటి సంప్రదాయం చెల్లుబాటు కాదని, అది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని 1995లో సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధించింది. సుప్రీంకోర్టు తీర్పు రాజకీయ నాయకులకు శరాఘాతం వంటిది. ప్రస్తుత గడ్డు పరిస్థితిని అధిగమించడం మమత బెనర్జీకి గట్టి సవాలే. కేంద్రంలో మోదీ సర్కారు, రాష్ట్రంలో ఆమెను తీవ్రంగా వ్యతిరేకించే బీజేపీ మనిషి అయిన గవర్నర్ జగదీప్ ధంపర్ ఉన్నంతకాలం మమత బెనర్జీకి రాజ్యాంగ పరంగా చిక్కులు తప్పవు. అన్ని మార్గాలు మూసుకుపోతే రాజీనామా చేయడం తప్ప మరో మార్గం లేదు దీదీకి. తాత్కాలికంగా రాజీనామా చేసిన తన నమ్మినబంటును పీఠంపై కూర్చోబెట్టి తెరవెనక నుంచి చక్రం తిప్పడమే మమతా బెనర్జీ ముందున్న ప్రస్తుత ప్రత్యమ్నాయం. ఇదేమీ మమత బెనర్జీకి పెద్ద కష్టమైన పనికాదు. శాసనమండలి లేని లోటు ఇప్పుడు స్పష్టంగా బెంగాల్, ఉత్తరాఖండ్ నాయకులకు తెలిసివస్తోంది. శాసనమండలి ఏర్పాటుకు తీర్మానం చేస్తూ పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. మరి కేంద్ర దానిని ఆమోదించాలి

# ఏపీలో ఎర్త్.. ఎవరికి..,బెర్త్ ఎవరికి

విజయవాడ, జూలై 10, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ఏం జరుగుతోంది.? మంత్రుల పనితీరుపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏ అభిప్రాయంతో ఉన్నారు? వారి పనికి సీఎంగా ఆయనిచ్చే మార్కులు ఎన్ని? ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మంత్రివర్గ కూర్పు సమయంలో అనేక సమీకరణాలను పరిగణనలోకి తీసుకున్న జగన్ వారిని కంటిన్యూ చేయబోతున్నారా? ఇష్యూ పరిశీలిస్తున్నారా? మొదట్లో 90 శాతం మార్కులు వస్తేనే సరి లేకుంటే కత్తెర అని హెచ్చరించిన సీఎం కొందరి పనితీరు మీద అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం మధ్య మంత్రివర్గ కూర్పు ఎలా ఉండబోతోంది? ముఖ్యమంత్రి ఇప్పుడేం చేయబోతున్నారు? మంత్రుల్లో జరుగుతున్న చర్చ ఏంటి? ఏపీ అధికార పార్టీలో హాట్ టాపిక్‌గా మారిందీ అంశం. 2019 ఎన్నికల్లో 151 సీట్లు సాధించి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ పక్కాగా ప్రాంతీయ-సామాజిక సమీకరణాలతో మంత్రివర్గానికి కూర్పు చేశారు. అందులో ఐదుగురికి ఉప ముఖ్యమంత్రి హోదా కట్టబెట్టారు. దీంతో పాటుగా పదవులు ఇచ్చే రోజే వారికి లక్ష్యం నిర్దేశించారు. రెండున్నారేళ్ల పాటే మంత్రులుగా కొనసాగుతారని, పని తీరు ఆధారంగా కొందరు కంటిన్యూ అవుతారని తేల్చిచెప్పారు. అయితే, ఇప్పటికే మంత్రులుగా వ్యవహరిస్తున్న వారి పదవీకాలం ముగియబోతోంది. ఇదే ఏపీలో చర్చనీయాంశంగా కనిపిస్తోంది. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో మార్పులు జరగబోతున్నాయన్న టాక్ జోరుగా నడుస్తోంది. ఇన్ అయ్యేది ఎవరు? ఔట్ అయ్యేది ఎవరన్న చర్చ జరుగుతోంది. మారబోయే సమీకరణాలుపై అంచనాలు వేసుకుంటున్నారు. జరగబోయే లెక్కలను బేరీజు వేసుకుంటున్నారు. రెండున్నరేళ్లలో మార్పు తప్పదన్న ముఖ్యమంత్రి జగన్ చెప్పిన మాటతో తమకు అవకాశం వస్తుందని ఆశావహులు ఎదురుచూస్తుంటే తమకేమవుతుందోనని ఇప్పుడున్న అమాత్యులు పరేషాన్ అవుతున్నారట. రెండున్నరేళ్ల తరువాత మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు ఉంటాయన్న ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీతో ఆశావహులు ఉత్సాహం చూపిస్తున్నారు. ముఖ్యంగా రోజా, కారుమురి నాగేశ్వర్‌రావు, అంబటి రాంబాబు, ఉదయభాను, జోగి రమేష్, ఆళ్ల రామకృష్ణరెడ్డి, దాడిశెట్టి రాజా, పార్థసారథి, ఆనం రామనారాయణరెడ్డి, స్పీకర్‌గా ఉన్న తమ్మినేని ఇలా ఇంకొందరు నేతలు మంత్రి పదవులపై గంపెడాశలు పెట్టుకున్నారు. ఇదిలా ఉంటే, సుబ్బారెడ్డి బాగా పట్టుబడితే తప్ప పెద్దగా చాన్స్ లేదన్న చర్చ జరుగుతోంది. వీరితో పాటు దాదాపు అన్ని జిల్లాల్లోనూ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల మధ్య పోటీ వాతావరణం ఎక్కువగా కనిపిస్తోంది. ప్రస్తుతం జగన్ క్యాబినె?ట్‌లో 25 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో ఎవరు ఔట్ అవుతారన్న దానిపైన్నే పార్టీలో ఎక్కువగా చర్చ జరుగుతోంది. సీఎం చెప్పిన అందరికీ రెండున్నరేళ్లే అన్న మాటలని లెక్కలోకి తీసుకుంటే 10 మందిని ఉంచి, మిగిలిన 15 మంది స్థానంలో కొత్తవారికి అవకాశం ఇస్తారని పార్టీలో కీలక నేతలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మంత్రుల్లో సీనియర్లతో పాటు మొదటిసారి మంత్రి అయిన వారిలోనూ కొందరిని కొనసాగిస్తారని సమాచారం. వీరిలో ఫైర్‌బ్రాండ్స్‌గా ఉన్న మంత్రులను కొనసాగించే అవకాశం ఉందన్న టాక్ నడుస్తోంది. వచ్చేది ఎన్నికల ఇయర్ కాబట్టి వారికి తోడు మరికొందరు ఫైర్ బ్రాండ్స్‌కి క్యాబినెట్ బెర్త్ ఖాయమన్న సంకేతాలు పార్టీలో కనిపిస్తున్నాయి. అయితే, తన కేబినెట్‌లోని మంత్రుల గురించి పూర్తి సమాచారంతో ఉన్న సీఎం పార్టీ కేడర్‌తో వారి సంబంధాలపై ఆరా తీస్తున్నారట. ఇది ఇప్పుడు మంత్రుల మధ్య హాట్‌టాపిక్‌గా మారుతోంది. తాను ఏరి కోరి తెచ్చుకున్న కొందరి మంత్రులపై సీఎం అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం మధ్య కంటిన్యూ అవ్వాలని చూస్తున్న మంత్రులు కొందరు మంత్రివర్గ విస్తరణలో తమ పరిస్థితి ఏంటన్న దానిపై అంచనాలు వేసుకుంటున్నారట. అదే సమయంలో ప్రస్తుతం కొనసాగుతున్న అమాత్యులు కొందరు తమ సొంత జిల్లాలో పార్టీ పరిస్థితులు కేడర్‌తో మమేకం అవటం క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయాలు తెలుసుకోవటంలో సరైన చొరవ చూపకపోవటంపైనా

సీఎం ఆగ్రహంగా ఉన్నారన్న చర్చ పార్టీలో జరుగుతోంది. ఉత్తరాంధ్ర మంత్రులు విశాఖలో రాయలసీమ మంత్రులు బెంగళూరులో ఆంధ్ర మంత్రులు హైదరాబాద్‌లో ఉంటున్నారంటూ వైసీపీలో ఓ చర్చ సాగుతోంది. అసెంబ్లీ సమావేశాల సమయంలోనూ సీఎం చెప్పినా నలుగురైదుగురు మంత్రులు మాత్రమే, అంశాల మీద పూర్తి సమాచారంతో రావటం ప్రతిపక్షాల విమర్శలను సమర్ధవంతంగా తిప్పి కొట్టటంలో ముందున్నారని సీఎం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. దీంతో రానున్న రోజుల్లో సమర్ధవంతంగా లేని మంత్రులపైన సీఎం ఎటువంటి చర్యలకు సిద్దమవుతారో అనే ఉత్కంఠ మంత్రుల్లోనూ పార్టీ ముఖ్యుల్లోనూ కనిపిస్తోంది. ముందు నుంచి సామాజిక ఈక్వేషన్స్ ఫాలో అయ్యే జగన్ ఈసారి కూడా అదే ఫార్ములా ఫాలో అవుతారని తెలుస్తుంది. ఆశావహులు ఎందరున్నా ఎలాంటి ప్రయత్నాలు చేస్తున్నా సీఎం మనసులో ఎవరున్నారో అనే దానిపై అంచనా వెయ్యడం కష్టమే అంటున్నారు పార్టీ నేతలు. చూడాలి మరి. రాబోయే

# సాకేకు తప్పని కష్టాలు



అనంతపురం, జూలై 10, '(న్యూస్ పల్స్)ఏపీ కాంగ్రెస్ కమిటీలో అసమ్మతి పతాక స్థాయికి చేరిందా? రెండేళ్లుగా పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మాజీ మంత్రి శైలజనాథ్‌పై ఓపెన్‌గా ఆ పార్టీ నేతలు మండిపడుతున్నారా? సీనియర్ నేతల సహాయనిరాకరణతో అన్నీ తానై వ్యవహరిస్తున్న శైలజనాథ్‌కు పదవి ఇబ్బంగా మారిందా? అధినాయకుల ఆశీస్సులు పుష్కలంగా ఉన్నా రాష్ట్ర నేతలు సహకరించడం లేదా? కరోనా లాక్‌డౌన్‌తో పూర్తి స్థాయిలో సొంత క్యాడర్‌ను తయారు చేసుకోలేకపోవడం శైలజనాథ్‌కు సమస్యగా మారిందా? ఇటీవల పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి ఉమెన్ చాందీ సమక్షంలో నేతలు విమర్శలకు ఎందుకు దిగారు?రాష్ట్ర విభజనతో ఏపీలో జవసత్వాలు కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల వరకూ రథసారథిగా మాజీ మంత్రి రఘువీరారెడ్డి కొనసాగారు. 2019 ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసిన ఆయన ఓడిపోవడంతో పాటు ఏపీ పీసీసీ చీఫ్ పదవికి రఘువీరా రాజీనామా చేశారు. తర్వాత జరిగిన ఎంపికలో పీసీసీ అధ్యక్షుడిగా మాజీ మంత్రి అనంతపురం జిల్లాకు చెందిన సాకే శైలజనాథ్‌ను ఏపీ పీసీసీ అధ్యక్షుడయ్యారు. అంతకుముందు కర్నాటకలో పార్టీ వ్యవహారాలను చూసిన శైలజనాథ్ గతంలో మాజీ మంత్రిగా సమైఖ్యాంధ్ర ఉద్యమనేతగా పనిచేశారు.పీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల నుంచి కొనసాగుతున్న శైలజానాథ్‌కు పార్టీలో ఉన్న కురు వృద్ధులు, సీనియర్లు సహకరించడం లేదట. కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, జేడీ శీలం, మాజీ ఎంపీ హర్షవర్ధన్, రఘువీరావంటి వారు పార్టీలో ఉన్నప్పటికీ సైలెంట్‌గానే ఉంటున్నారన్న టాక్ వినిపిస్తోంది. జాతీయ స్థాయిలో పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు అప్పుడప్పుడు కనిపిస్తున్నారే తప్ప రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్‌గా ఉండటం లేదు. కేంద్ర మాజీ మంత్రి, సినీ నటుడు చిరంజీవి పార్టీలో ఉన్నాడో లేడో తెలియని పరిస్థితి. అసలే అంతంత మాత్రంగా క్యాడర్. దీనికి తోడు సీనియర్లు సహకరించకపోవడం. అయినా తనదైన శైలిలో నెట్టుకొస్తున్న శైలజనాథ్‌పై ఇటీవల కొందరు నాయకులు ఓపెన్‌గానే విమర్శలకు దిగుతున్నారట. ఇదే పార్టీ క్యాడర్‌ను అయోమయానికి గురిచేస్తోందట.రాష్ట్రంలో వైసీపీ పాలనపై తాజాగా జరుగుతున్న పరిణామాలపై పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడం లేదని అధ్యక్షుడు కనిపించడం లేదని కొందరు నేతలు మండిపడుతున్నారు. ఇటీవల విజయవాడలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఉమెన్ చాంది ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ సహా పలువురు అసమ్మతి వ్యక్తం చేశారు. చింతా మోహన్ నేరుగా అధ్యక్షుడిపై విమర్శలు ఎక్కుపెట్టారు. రాష్ట్రంలో పార్టీని నడిపించడంలో శైలజానాథ్ విఫలమయ్యారని సీనియర్లను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. పార్టీ కార్యక్రమాల్లోనూ కొందరునేతలు పాల్గొనడం లేదనీ ఫిర్యాదు చేశారన్నది టాక్.ఇలాంటి పరిస్థితుల్లోనే ఏపీ పీసీసీ పదవి మార్పుపైనా చర్చ జరుగుతోంది. పలువురు సీనియర్లు పదవి కోసం అధిష్ఠానం వద్ద పైరవీలు చేస్తున్నారని సమాచారం. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న శైలజనాథ్ రాష్ట్రంలో పార్టీ కమిటీలు ఎంపిక చేయడంలోనూ తమ వారికి పెద్దపీట వేశారన్న విమర్శలు ఉన్నాయి.పార్టీలోఓవర్గంఆయననుతీవ్రంగావ్యతిరేకిస్తున్నవేళ రఘువీరాలాంటివారు మద్దతు ఇవ్వడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. సాధారణంగా పీసీసీ పదవీ కాలం మూడేళ్లు వరకూ ఉంటూంది. శైలజనాథ్‌కు మరో ఏడాది పదవిలో కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే పలువురు నేతలు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారన్న సమాచారం ఆయన వర్గంలో ఆందోళన కలిగిస్తోంది.మరో ఏడాది గడిస్తే సార్వత్రిక ఎన్నికల ముందు పీసీసీని మార్చే సాహసం అధిష్టానం చేయదని ఎన్నికల వరకూ ఆయనే పీసీసీగా ఉంటారని, ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఏడాది కంటే ముందే శైలజనాథ్ పదవి నుంచి తప్పుకుంటారన్న ప్రచారం జరుగుతోంది. సీనియర్ల సహాయ సహకారాలు లేకపోవడం పార్టీలో విమర్శలు ఎక్కువ కావడంతో ఆయన మనస్తాపం చెందారన్న ప్రచారమూ జరుగుతోంది. ఆయన అనుచరులు అనుకుంటున్న, బయటకు చెప్పుకుంటున్న మాట కూడా ఇదే. అందుకే శైలజానాథే తనకీ పదవి అక్కర్లేదన్న భావనతో ఉన్నారన్న చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని వచ్చే ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలన్న లక్ష్యంతో హస్తం శ్రేణులు కదం తొక్కుతుంటే ఏపీలో మాత్రం పరిస్థితి నానాటికీ తీసికట్టు అన్న చందంగా తయారైందని హార్డ్‌కోర్ క్యాడర్ అంటోంది. మరి భవిష్యత్తులో పార్టీలో ఎలాంటి సంస్కరణలు తెస్తారో, ఎలాంటి మార్పులు వస్తాయో వేచి చూడాలి.

# సుబాబుల్ రైతుల పరిస్థితి దారుణం

విజయవాడ, జూలై 10, (న్యూస్ పల్స్)కృష్ణా జిల్లాలో సుబాబుల్ రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. సుబాబుల్ కర్ర కొనుగోలులో మార్కెట్ యార్డుల పర్యవేక్షణ కొరవడడంతో పేపర్ కంపెనీలు, ట్రేడర్లు ఆడింది ఆట పాడింది పాటగా మారింది. ఏదో ఒక పేరుతో ఏటా ధర తగ్గించి రైతులను పీల్చిపిప్పి చేస్తున్నారు. ధర గిట్టుబాటు కాని పరిస్థితుల్లో వేలాది ఎకరాల్లో సుబాబుల్‌ను రైతులు తొలగిస్తున్నారు. డీజిల్ ధరల పెరుగుదల ప్రభావం కూడా సుబాబుల్ రైతులపై తీవ్రంగా పడుతోంది. సుబాబుల్ కర్ర కట్టింగుకు అవసరమైన యంత్రాల కిరాయిలు ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.13 వేలకు పెరగడం రైతులకు భారంగా మారింది.ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం టన్ను కర్రకు మద్దతు ధరను రూ.4,200గా ప్రకటించింది. మార్కెట్ యార్డుల పర్యవేక్షణలో రైతులకు పేపర్ కంపెనీలు చెల్లింపులు జరిపేవి. కర్ర నరకడానికి, యార్డుకు తరలించేందుకు టన్నుకు రూ.700 ఖర్చులుపోను రూ.3,500 వరకూ రైతులకు అందేది. మంచి ఆదాయ వనరుగా ఉండటంతో కృష్ణా జిల్లా పశ్చిమ ప్రాంతంలో 60 వేల ఎకరాల్లో సుబాబుల్ సాగు విస్తరించింది. ప్రభుత్వాల విధానాలు మారడంతో మార్కెట్ యార్డుల పర్యవేక్షణ కొరవడింది. ట్రేడర్లకు లైసెన్స్‌లు ఇచ్చి వారి ద్వారానే పేపర్ కంపెనీలు కర్ర కొనుగోలు చేస్తున్నాయి. ట్రేడర్లు రంగప్రవేశం చేసిన వెంటనే యార్డులో లారీ లోడింగ్, కంపెనీకి రవాణా కిరాయిల భారాన్ని రైతులపై మోపి మద్దతు ధర నుండి ఈ మొత్తాన్ని మినహాయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో గతేడాది టన్నుకు రూ.1800 ధర మాత్రమే రైతులకు అందింది. తాజాగా పేపర్ కంపెనీలు సుబాబుల్ మద్దతు ధరను టన్నుకు రూ.300 తగ్గించాయి. లారీ కిరాయిలు పెరిగాయని ఇతరత్రా కారణాలు చూపి టన్ను కర్రను రూ.1,300కు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో, రైతులు కనీస ఆదాయం రాక క్రమంగా సుబాబుల్ తోటలను తొలగిస్తున్నారు. ఈ ఏడాది పది వేల ఎకరాల్లో తోటలు తీసివేశారు. గత మూడేళ్లలో జిల్లాలో 23 వేల ఎకరాల విస్తీర్ణంలో తోటలను తొలగించారు. సాగు విస్తీర్ణం 60 వేల ఎకరాల నుంచి 37 వేల ఎకరాలకు తగ్గిపోయింది.ఎకరన్నరలో సుబాబుల్ సాగు చేశా. మొదటి కటింగ్‌లో మార్కెట్ యార్డుల ద్వారా విక్రయిస్తే 30 టన్నులకు రూ.1.10 లక్షల ఆదాయం వచ్చింది. ఇప్పుడు యార్డుల ద్వారా కొనుగోలు లేకపోవడంతో నాలుగేళ్ల తర్వాత దిగుబడి, నాణ్యతలో తేడా లేకపోయినా రెండో కటింగ్‌లో దళారులకు అమ్మితే రూ.30 వేలు మాత్రమే వచ్చింది. ఈ మొత్తం ఎరువులకు, ఒకటికి పదిసార్లు తిరిగి పంటకు నీరు పెట్టడానికి కూడా సరిపోని విధంగా ఉంది. మొదటి కటింగ్‌తో పోలిస్తే రెండో కటింగ్‌లో రూ.80 వేల ఆదాయం కోల్పోయా. గిట్టుబాటు కాకపోవడంతో మొద్దులు తొలగించానని రైతు చెబుతున్నారు

# రాజకీయ సమాధా... ఏంటీ

ఏలూరు, జూలై 10, (న్యూస్ పల్స్)వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు కవ్విస్తూనే ఉన్నారు. రెచ్చగొడుతూనే ఉన్నారు. నిత్యం జగన్ కు నేరుగా లేఖలు రాస్తూ ఇరకాటంలో పెట్టాలని చూస్తున్నారు. జగన్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా గుర్తు చేస్తూ రఘురామ కృష్ణంరాజు లేఖలు రాస్తుండటం పార్టీలో చర్చనీయాంశమైంది. ఇటీవల రాజద్రోహం కేసు కింద రఘురామ కృష్ణంరాజు అరెస్ట్ అయ్యారు. అరెస్ట్ తర్వాత ఆయన దూకుడు తగ్గుతుందని అందరూ భావించారు.కానీ గతంలో రచ్చ బండ పేరుతో రోజూ మీడియా సమావేశాలు పెట్టి వైసీపీ ప్రభుత్వాన్ని, జగన్ ను విమర్శించే రఘురామ కృష్ణంరాజు ఇప్పుడు లేఖల పేరుతో ఇరకాటంలో పెట్టాలని చూస్తున్నారు. ఇంత జరిగినా రెచ్చగొట్టడం ఎందుకు రాజుగారూ అంటే నేనింతే అని అంటున్నారు. ఇప్పటికే రఘురామ కృష్ణంరాజు తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారంటూ అన్ని పార్టీల ఎంపీలకు లేఖలు రాసి జగన్ పార్టీని జాతీయ స్థాయిలో బద్నాం చేయాలని చూశారు. సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు.నిజానికి రఘురామ కృష్ణంరాజును చూస్తుంటే ఆయనలో కసి మరింత పెరిగినట్లు కన్పిస్తుంది. ఒక రాజకీయ నేతకు ఇది పనికిరాదని ఆయన సన్నిహితులే చెబుతున్నారు. ఆయనకు సమీప బంధువు, సీనియర్ రాజకీయ నేత కూడా కొంచెం తగ్గమని సూచించినా రఘురామ కృష్ణంరాజు ఏమాత్రం కేర్ చేయడం లేదు. ఇది రాజీకీయంగా భవిష్యత్ లో నష్టమని పలువురు సూచిస్తున్నా ఆయన వినడం లేదు.రఘురామ కృష్ణంరాజుకు వైసీపీ మీద, ఆ పార్టీ అధినేత జగన్ మీద చిరాకు, ఆగ్రహం ఉంటే వెంటనే రాజీనామా చేయాలి. అనేక మంది రాజకీయ నేతలు అదే చేస్తారు. కానీ ఎంపీ పదవి ఊడిపోతుందేమోనని, ఉప ఎన్నిక జరిగితే గెలవలేమోనన్న భయంతోనే రఘురామ కృష్ణంరాజు పదవికి రాజీనామా చేయడం లేదంటున్నారు. అంతేకాకుండా టీడీపీకి చేరువయ్యేందుకు నిత్యం జగన్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం రఘురామ కృష్ణంరాజు చేస్తున్నారన్న టాక్ కూడా ఉంది. మొత్తం మీద రఘురామ కృష్ణంరాజు రాజకీయంంగా తనను తాను సమాధి చేసుకునేందుకే డిసైడ్ అయినట్లు కనిపిస్తుంది

# ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి మేకపాటి పర్యటన

నెల్లూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి శనివారం ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటన చేశారు. ఇందులో భాగంగానే ఏ.ఎస్ పేట మండలంలో కొత్తగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయ భవనాలను మంత్రి మేకపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగారైతు భరోసా కేంద్రం ముందు భాగం కూరగాయలతో రూపుదిద్దుకున్న సహజసిద్ధమైన రంగవల్లిని తీర్చిదిద్దినవారిని స్థానిక మహిళలను మంత్రి అభినందించారు.మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డికి అట్టహాసంగా, ఏ.ఎస్ పేట మండల వైసిపి నాయకులు స్వాగత ఏర్పాట్లు చేశారు.అడుగడుగునా మంత్రికి పూల గుచ్ఛాలతో స్వాగతం పలుకుతూ,

## రైతు భరోసా, సచివాలయ భవనాలు ప్రారంభం

శాలువాలతో స్థానిక వైకాపా నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరంఏ.ఎస్ పేట మండలంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై నియోజకవర్గ అధికార యంత్రాంగం, స్థానిక నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆత్మకూరు ఆర్డీవో చైత్రవర్షిణి, డ్వామా పీడీ తిరుపతయ్య, రాజవోలు సొసైటీ అధ్యక్షుడు కాటంరెడ్డి నరసింహా రెడ్డి, సర్పంచ్ షేక్ తాజునిసా, ఏ.ఎస్ పేట మండల వైసీపీ నాయకులు నంది వివేకనందరెడ్డి, బోయళ్ల చెంచురెడ్డి, పద్మజ, పులిమి వెంకట రమేశ్, సుధాకర్ రెడ్డి,మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శులుగా మారుతున్న మహిళ

తిరుపతి, జూలై 10, (న్యూస్ పల్స్)ఒకప్పుడు ఇంటికే పరిమితం అయిన మహిళలు ఇప్పుడు ఎంతోమందికి మార్గదర్శులుగా మారారు.తమ ప్రతిభతో తమ ఇంటినే కాదు ఊరుని కూడా చక్కదిద్దుతున్నారు. చినుకు జాడలేని నేలపై కొత్త ఆశలు చిగురించేలా చేస్తున్నారు. అటువంటి ఓ అద్భుతమైన గొప్ప అభివృద్ధికి మార్గదర్శిగా మారారు ఓ సాధారణ మహిళ.ఏపీలోని చిత్తూరు జిల్లాకు చెందిరన పారేశమ్మ అనే ఓ సాధారణ మహిళ సాగు బరువైన చోట శిరులు పండేలా చేసింది. బీడువారిన భూములలో పచ్చదనం మొలకెత్తేలా చేసింది. కరవు పల్లెలను సస్యశ్యామలం చేసింది. రైతుల్లో చైతన్యం నింపింది. 16 గ్రామాల పల్లెల్లో చైతన్యం నింపింది పారేశమ్మ అనే ఓ సాధారణ మహిళ. అసాధారణ అభివృద్ధికి బాటలు వేసింది. ఐక్యరాజ్య సమితితో శభాష్ అనిపించుకుంది పారేశమ్మ. చుక్క నీరులేని చోట పంటలేం పండుతాయి అని నిరాశ పడిన రైతన్నల్లో చైతన్యాన్ని నింపి..పంట మార్పిడి, నీటి సంరక్షణ, సాగులో పొదుపు పద్ధతుల గురించి అవగాహన కల్పించిం ఐక్యరాజ్య సమితితో శభాష్ అనిపించుకుంది చిత్తూరు జిల్లాకు చెందిన వాటర్ ఉమెన్ పారేశమ్మ.చిత్తూరు జిల్లాలోని పడమటి మండలాల్లోని చాలా గ్రామాలు కరువుకు కేరాఫ్ అడ్రస్ గా ఉండేవి. 1000 నుంచి 12వందల అడుగులు తవ్వితే కానీ చుక్కనీరు కనిపించేది కాదు. నీళ్లు లేకపోవడంతో రైతులు వ్యవసాయాన్ని వదిలేసి.. ఉపాధి కోసం బెంగళూరు వలస వెళ్లిపోయేవారు. నిరాశ నిండిని జీవితాల్లోకి వెలుగులు తెచ్చింది పారేశమ్మ. ఓ స్వచ్ఛంద సంస్థ సాయంతో జల సంరక్షణలో 16 గ్రామాల పల్లెల్లో చైతన్యాన్ని తీసుకొచ్చింది పారేశమ్మ. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నీటి పొదుపు, ప్రత్యామ్నాయ పంటసాగుపై రైతాంగానికి అవగాహన కల్పించారు. ఐక్యరాజ్యసమితి అవార్డుకు ఎంపికయ్యి శెభాష్ అనిపించుకుంది.చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లె సమీపంలోని గోపిదిన్నె గ్రామానికి చెందిన పారేశమ్మ.. 10బిష్ట్ర క్లాస్ చదివి ఐటీఐ పూర్తి చేశారు. మొదట్లో చిన్నాచితకా ఉద్యోగాలు చేసింది. ఆ తరువాత ఫౌండేషన్ ఫర్ ఎకొలాజికల్ సెక్యూరిటీ సంస్థలో చేరి..పర్యావరణ పునరుద్ధరణ, వనరుల పరిరక్షణ వంటి అంశాల్లో ఈ సంస్థ కృషి చేస్తోంది. ఆ విధానాలను పల్లెలకు వెళ్లి రైతులకు అవగాహన కల్పించడం పారేశమ్మ పని. ఈ వృత్తి ఆమెకు చాలా ఇష్టాన్ని కలిగించింది.

# లైమ్ లైట్ లోకి కాటసాని




కర్నూలు, జూలై 10, (న్యూస్ పల్స్)కర్నూలు జిల్లా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.. రూట్ మార్చారా ? మౌనంగా ఉంటే కష్టమేనని భావిస్తున్నారా ? అటు పార్టీలోను, ఇటు నియోజకవర్గంలోనూ ఇబ్బందులు తప్పవని గ్రహించారా ? అంటే తాజా పరిణామం అవుననే స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం కాటసాని దూకుడు పెంచారు. అదేసమయంలో తన రాజకీయ ట్రాక్కూడా మార్చారు. గతానికి భిన్నంగా ఆయన ఫైర్ బ్రాండ్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. రాజకీయాలకు పెట్టనికోట అయిన కర్నూలులో చాలా మంది కీలక నేతలు ఫైర్ బ్రాండ్ల మాదిరిగా రెచ్చిపోతున్నారు. ఈ క్రమంలో ఎంతో సీనియర్ మోస్ట్ నాయకుడు అయిన కాటసాని రాంభూపాల్ రెడ్డి మాత్రం సైలెంట్ గానే ఉన్నారు. కాటసాని ఆరు సార్లు ఎమ్మెల్యే అయినా వివాదాలకు ఎప్పుడూ కాస్త దూరంగానే ఉంటారన్న పేరుంది.కానీ, తనకన్నా జూనియర్లు.. నిన్న మొన్ననే రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మాత్రం.. బిజీఅవుతున్నారు.. కీలక వ్యాఖ్యలతో పాలిటిక్స్‌ను వేడెక్కిస్తున్నా రు. దీంతో జిల్లాలో పాణ్యం నియోజకవర్గం.. గురించి పెద్దగా చర్చలేకుండా పోయింది. మరోవైపు.. ఇక్కడి మాజీ వైసీపీ నాయకురాలు.. చరితా రెడ్డి తిరిగి వైసీపీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆమె గతంలో ఇక్కడ వైసీపీ తరఫున గెలవడం తోపాటు గట్టి వాయిస్ వినిపించారు. టీడీపీని ఇరుకున పెట్టేలా వ్యాఖ్యలు సంధించారు. దీంతో పాణ్యం నియోజకవర్గం రాజకీయాలు లైమ్‌లైట్‌లో ఎప్పుడూ.. హాట్‌హాట్‌గా సాగాయి.అయితే.. ఆమె గత ఎన్నికలకు ముందు.. వైసీపీని వీడి టీడీపీలోకి వెళ్లారు. అక్కడ నెగ్గలేక పోతున్నారు. పైగా వైసీపీలోనే ఉంటే.. తనకు గుర్తింపు ఉండేదని.. పలుమార్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎప్పుడు అవకాశం వస్తే.. అప్పుడు వైసీపీ గూటికి వచ్చేందుకు చరితా రెడ్డి రెడీగాఉన్నారు. చరితారెడ్డికి ఈ నియోజకవర్గంలో పార్టీలతో సంబంధం లేకుండా బలం ఉంది. వాళ్లు రిటర్న్ బ్యాక్ వస్తే ఇక్కడ పార్టీ ఎంతైనా డిస్టర్బ్ అవుతుంది. అందుకే ఆమెకు కాటసాని రాంభూపాల్ రెడ్డి చెక్ పెట్టే పనిలో ఉన్నారు.ఈ నేపథ్యంలో తన దూకుడు పెంచకపోతే.. కష్టమే అని భావించిన కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇటీవల కాలంలో టీడీపీని టార్గెట్ చేసుకుని వ్యాఖ్యలు సంధిస్తున్నారు. తరచుగా మీడియా ముందుకు వస్తున్నారు. ప్రజల మధ్య ఉంటున్నారు. నిజానికి ఎంతో సీనియర్ ఎమ్మెల్యే అయిన కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇప్పటికీ.. సౌమ్యుడిగానే పేరుతెచ్చుకున్నా.. మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా మారాల్సివస్తోందని.. పరిశీలకులు చెబుతున్నారు.

# ఎస్పీకి ఆత్మీయ వీడ్కోలు

మచిలీపట్నంజూలై 10, (న్యూస్ పల్స్)రెండు సంవత్సరాల పాటు వినూత్న కార్యక్రమాలతో, సిబ్బంది సంక్షేమం లో కృష్ణాజిల్లాలో తనదైన ముద్ర వేసుకొని బదిలీపై తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా బదిలీ అవుతున్న జిల్లా ఎస్పీ ఎం రవీంద్రనాథ్ బాబుకు ఆర్మ్మర్డ్ రిజర్వ్ ఆధ్వర్యంలో పెరేడ్ నిర్వహించి ఘనంగా నిర్వహించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ముందుగా పెరేడ్ కమాండర్ తో గౌరవవందనం స్వీకరించి, పెరేడ్ పరిశీలన అనంతరం ప్లటున్ల వారీగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, వారి నుండి ఆత్మీయ వీడ్కోలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి సిబ్బంది అందించిన సహకారం అభినందనీయం, బదిలీల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కి బదిలీ అవుతున్నప్పటికీ మీ యొక్క సేవలను ఎన్నడు నా మదిలో నెమరు వేసుకుంటూ ఉంటానని, మనం అందరం కలిసికట్టుగా ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య కరోనా వైరస్. ఆ సమయంలో లా అండ్ ఆర్డర్ సిబ్బంది కన్న,ఆర్మ్మర్ రిజర్వ్ పోలీస్ అధికారులు సిబ్బంది అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని, అనునిత్యం రహదారులపై ఉండి శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రధాన భూమిక పోషించారని కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఆర్ఎస్సై, ఆర్ ఎస్ ఐ లు, ఆర్ఐలు, డీఎస్పీలు, అడిషనల్ ఎస్పీ ఇలా ఒకరిని కాదు, అందరూ ఏ పని గురించి చెప్పిన ఎంతో నిబద్ధత గా విధులు నిర్వర్తించారని, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో ఎంతో మంది సిబ్బంది వైరస్ బారినపడి కోలుకున్న, కొంతమందిని కోల్పోయామని, వారందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు.కరొన సమయంలో బెడ్లు దొరక్క ఏ ఒక్క సిబ్బంది ఇబ్బంది పడకూడదని సిబ్బంది సంక్షేమాన్ని కాంక్షించి ప్రత్యేకంగా కోవిడ్ కేర్ సెంటర్ను ఏర్పాటు చేసి 80 మందికి పైగా సిబ్బందికి వైద్య చికిత్స అందజేశామని, అలాగే హోంగార్డ్స్ సంక్షేమం కోసం ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలు హోంగార్డ్స్ కూడా వచ్చేలా చర్యలు తీసుకున్నామని, రెండు సంవత్సరాల పాటు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వర్తించామంటే అది అందరి యొక్క కృషి తోనే సాధ్యం అయిందని మీ అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. తరువాత ఎస్పీ జిల్లా ఆర్మ్మర్ రిజర్వ్ తరపున ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణ, ఇతర అధికారులు శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి ధర్మేంద్ర, పట్టణ డీఎస్పీలు మాసుం భాష, రాజీవ్ కుమార్, భరత్ మాతాజి, మోజెస్ పాల్, రమేష్, , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రమణ, సి ఐ-2 శ్రీనివాసరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్, పట్టణ సి ఐలు అంకబాబు, భీమరాజు, రమేష్ , కొండయ్య, సన్యాసి నాయుడు, రామకృష్ణ, ఆర్ఐలు శ్రీనివాస రావు, చంద్రశేఖ, విజయసారథి, ఎస్సైలు ఆర్ ఎస్ ఐ లు సిబ్బంది పాల్గొన్నారు

# జగన్ ప్లాన్ తో చంద్రబాబు



గుంటూరు, జూలై 10, (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అన్ని పార్టీల వ్యూహాలపై ఊహాగానాలు వెలువడుతున్నాయి. ప్రధానంగా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఏంటన్న చర్చ ఎక్కువగా జరుగుతుంది. ముఖ్యంగా అభ్యర్థుల ఎంపికలో టీడీపీ అధినేత చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న ఆసక్తి ఉంది. పాత సంప్రదాయం ప్రకారమే వెళతారా? కొత్త రక్తాన్ని తెరపైకి తెస్తారా? అన్నది పార్టీలో పెద్ద డిస్కషన్ అయింది.గత ఎన్నికల్లో జగన్ చాలా వరకూ కొత్త వారికి ఎంపీ టిక్కెట్లు ఇచ్చారు. నందిగం సురేష్, లావు శ్రీకృష?ణదేవరాయలు, మార్గాని భరత్, ఎంవీవీ సత్యనారాయణ, బెల్లాని చంద్రశేఖర్, గొట్టేటి మాధవి, సత్యవతి, చింతా అనురాధ, కోటగిరి శ్రీధర్, డాక్టర్ సంజీవ్ కుమార్, తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్ దాదాపు 90 శాతం కొత్తవారే. యువతే అధికంగా ఉన్నారు. ఇది ఖచ్చితంగా ప్రయోగమే. అయితే జగన్ హవాలో వీరంతా విజయం సాధించి ఎంపీలు అయి తొలిసారి పార్లమెంటులోకి అడుగుపెట్టారు. అయితే చంద్రబాబు మాత్రం పాత తరం వారికే టిక్కెట్లు ఇచ్చి గత ఎన్నికల్లో భంగపడ్డారు. మూడు పార్లమెంటు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.చంద్రబాబు గత ఎన్నికల్లోనూ పాత పద్ధతుల్లోనే ఎక్కువ మంది మాజీలకు టిక్కెట్లు ఇచ్చారు. వీరంతా గతంలో ఎంపీలుగా చేసిన వాళ్లే. వారి పాలన ప్రజలు చూశారు. జగన్ కొత్త వారిని పెట్టడంతో మొన్నటి ఎన్నికలలో ప్లస్ అయింది. ఎంపీల అభ్యర్థుల ప్రభావం ఎమ్మెల్యే అభ్యర్థులపై కూడా సహజంగానే పడుతుంది. దీంతో ఈసారి ఎంపీ అభ్యర్థులను కొత్త వారికి ఇవ్వాలన్న డిమాండ్ బాగా విన్పిస్తుంది.ఇటీవల చంద్రబాబు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులను నియమించారు. వారంతా కొత్తవారు. యువకులే. వీరినే అభ్యర్థులుగా చేస్తారంటూ ప్రచారం ఉంది. అయితే వీరిలో ఎక్కువ మంది పార్లమెంటు అభ్యర్థిగా సరిపోరన్న టాక్ ఉ ంది. దీంతో కొత్తవారిని ఎంపిక చేయాలని పలువురు చంద్రబాబుకు సూచిస్తున్నారు. అయితే ఆర్థికంగా బలమైన, యువనేతలకు అప్పగించాలన్నది చంద్రబాబు యోచన. మరి ఎన్నికల సమయానికి జగన్ చేసిన ప్రయోగం చంద్రబాబు చేస్తారా? అన్నది అనుమానమే.

## సైనికుడి కుటుంబానికి అండగా వుంటాం

గుంటూరు భరత మాత పోరులో వీర మరణం పొందిన గుంటూరు జిల్లా కి చెందిన జస్వంత్ రెడ్డి భౌతికకాయా నికి హోంమంత్రి సుచరిత నివాళుల ర్పించారు. దేశ రక్షణ కోసం తన ప్రాణాలు ఇవ్వడం.. జస్వంత్ త్యాగం మరవలేనిదన్నారు. అతి చిన్న వయసులోనే వీర జవాన్ జస్వంత్ రెడ్డి మరణించటం బాధాకరమని, దేశం కోసం బిడ్డ ప్రాణాలు ఇచ్చి ఆ తల్లిదండ్రుల జన్మ చరితార్థమని కొనియాడారు సుచరిత. జస్వంత్ కుటుంబసభ్యులకు ప్రభుత్వ తరపున రూ. 50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. తమ్ముళ్ల కోసం జస్వంత్ నిరంతరం ఆలోచించే వాడని.. వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున జస్వంత్ కుటుంబానికి అండగా ఉంటామని హోంమంత్రి సుచరిత తెలిపారు.

## దిశా యాప్ కు గ్రామస్థాయిలో అవగాహన

విశాఖపట్నంప్రభుత్వం ప్రవేశ పెట్టిన దిశా యాప్ పై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు.విశాఖలో దిశా యాప్ పై జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఈ దిశా యాప్ ద్వారా మహిళల భద్రతే ప్రధాన ధ్యేయంగా కృషి చేయాలన్నామని చెప్పారు.దిశా పోలీస్ స్టేషన్ లు వచ్చాయని త్వరలో మహిళా కోర్టు లు రాబోతున్నాయని చెప్పారు. సైబర్ మిత్రా ని ప్రభుత్వం వచ్చిన వెంటనే లాంచ్ చేయడం జరిగిందని, ఏ ఫిర్యాదు అయినా తక్షణమే యాక్షన్ తీసుకుంటామని తెలిపారు.మహిళా మిత్ర గా ఎవరైనా ఎన్ రోల్ చేసుకోవచ్చని పోలీస్ స్టేషన్ పరిదిలో మహిళా మిత్ర కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారు.స్పందన అనే కార్యక్రమంతో సామాన్య ప్రజలకు ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉన్నారని దిశాయాప్ ద్వారా మహిళా లకు భద్రత, దైర్యం వచ్చిందని తెలిపారు.

# పట్టుదలే కొంప ముంచిందా

## షర్మిల, ఆర్ఆర్ ఆర్ విషయం

విజయవాడ, జూలై 10, (న్యూస్ పల్స్)గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవడం అంటే ఇదే. జగన్ కు ఇదే ఎక్కువగా కిక్ ఇస్తున్నట్లు కనపడుతుంది. సీనియర్ నేత ఉండవల్లి అరుణ్ కుమార్ జగన్ విషయంలో చేసిన వ్యాఖ్యల్లో నిజముందనిపిస్తుంది. ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగాల్సిన ప్రయాణాన్ని జగన్ కావాలని కుదుపులు తెచ్చుకుంటున్నారు. బ్రేకులు వేసుకుంటున్నారు. ఇవన్నీ జగన్ కు పెద్ద విషయాలుగా కన్పించక పోవచ్చు కాని ప్రజల్లో నోళ్లలో మాత్రం నానుతున్నాయి. ఒక్కసారి జగన్ మాట్లాడితే సెట్ అయిపోయే విషయాలను గోరంతది కొండంత చేసుకుంటున్నారు. కోతిపుండు బ్రహ్మారాక్షసి సామెతను జగన్ గుర్తకు తెప్పిస్తున్నారు.నిజానికి జగన్ కు ఎటువంటి సమస్య లేదు. ప్రజలు ఫుల్లుగా అధికారం ఇచ్చారు. సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారు. పార్టీలో తానే మోనార్క్. తాను చెప్పినట్లే అంతా నడిచిపోతుంది. విపక్షాలు సయితం ఏమంత బలంగా లేవు. జగన్ ది చాలా చిన్నవయసు. చంద్రబాబు అనంతరం జగన్ కు సరైన ప్రత్యర్థే ఉండరు. ఇప్పుడే తన ఓటు బ్యాంకును పటిష్టం చేసుకుంటున్నారు. ఇలాంటి సమయంలో జగన్ తెచ్చి పెట్టుకున్న సమస్యలు ఆయననే ఇబ్బంది పెడుతున్నాయి. ప్రధానంగా రఘురామ కృష్ణరాజు అంశం రోజురోజుకూ జటిలం కానుంది. పార్లమెంటు సమావేశాల్లో ఇది జగన్ కు చిక్కులు తెచ్చిపెట్టనుంది.రఘురామ కృష్ణరాజు విషయంలో జగన్ మరీ పట్టుదలకు వెళ్లారు. ఆయన అనేక సార్లు తన సమస్యలను, తనకు పార్టీ పరంగా ఎదురవుతున్న అవమానాల గురించి చెప్పుకోదలచుకున్నారు. జగన్ అపాయింట్ మెంట్ ను అనేక సార్లు అడిగారు. ఒక్కసారి జగన్ రఘురామ కృష్ణరాజుకు అపాయింట్ మెంట్ ఇచ్చి ఉంటే ఈ సమస్య ఇంతదూరం వచ్చేది కాదు. జగన్ ఒక్క నవ్వు నవ్వి భుజం మీద తడితే రఘురామ కృష్ణరాజు పూర్తిగా మెత్తబడిపోయేవారు. కానీ పట్టుదలకుపోయి ఆయనను అరెస్ట్ చేయించడంతోనే ఆయన మరింత రెచ్చిపోవడం, ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయడం వంటివి జరిగాయి. ఇప్పుడు పార్లమెంటులో ఈ విషయం చర్చకు వచ్చి ఎంపీలు రఘురామను సమర్థిస్తే జగన్ పరువు జాతీయ స్థాయిలో మరింత దిగజారుతుంది.ఇక తన సొంత చెల్లెలు షర్మిల విషయంలోనూ జగన్ అదే తప్పు చేసినట్లు అనిపిస్తుంది. తన విజయం కోసం అహర్నిశలూ శ్రమించిన చెల్లెలకు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఎలాంటి పదవి ఇచ్చినా ఎవరూ అభ్యంతరం తెలపరు. షర్మిల ఏ పదవికైనా అర్హురాలే. అయితే పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ నెంబర్ 2 అన్న శబ్దాన్ని వినపడటం జగన్ కు ఇష్టం లేదు. షర్మిలకు పదవి ఇస్తే మరో అధికారిక కేంద్రం ఏర్పడుతుందని అనుమానించారు. అందుకే షర్మిలను దూరంగా పెట్టారు. ఆమెను పిలిచి ఒకసారి జగన్ మాట్లాడి ఉంటే కుటుంబ సమస్యలు వీధికెక్కేవి కావు. కాబట్టి ఉండవల్లి అరుణ్ కుమార్ చెప్పిన విషయాలు అక్షర సత్యాలు. జగన్ ఒక మెట్టు దిగి ఉంటే ప్రశాంతంగా పాలన చేసుకుని ఉండేవారు. కేవలం ఇగోలతోనే ఈ ఇబ్బందులను జగన్ కొని తెచ్చుకున్నారు.

## ఎస్టీ జాబితాలోకి కొండకుమర్లు

### సర్వే నిర్వహించిన రెవిన్యూ సిబ్బంది

విశాఖపట్నం విశాఖపట్నం జిల్లా అరకులోయ ఉదయం న్యూస్ ప్రతినిధి అరకులోయ మండలం మాడగడ పంచాయతీ మాడగడ గ్రామం లో కొండకుమర్ల ను ఎస్టీ జాబితా లో చేర్చేందుకు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు పంచాయతీ వీఆర్వో తో పాటు అరకులోయ మండలం వివిధ పంచాయతీ విఆర్వో లతో సర్వే నిర్వహించారు వారి యొక్క వృత్తి వ్యవహారాలు కట్టుబాట్లు తో పాటు సామాజిక ఆర్థిక అంశాల వివరాలు పై సర్వే చేయడం జరిగింది అనేక ఎన్నో ఏళ్ళు గా పాటు విద్య అనేక సదుపాయాలు దూరంగా ఉండి ఎన్నో ఇబ్బంది పడుతున్న కొండకుమర్ల ఎస్టీ జాబితా లో ఎన్నో ఏళ్ళు పాటు గిరిజన సంఘం ప్రజాసంఘాలు రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్లిన ప్రభుత్వల నిర్లక్ష్యం వల్లన తరతరాలుగా నష్టపోతున్నారు కొండకుమర్ల కావటం వలన పాఠశాలల్లో వసతి సౌకర్యాలు కల్పించడం లేదు అందువలన చదువుకు దూరమై. విధి బాలలుగా మారుతున్నారు గ్రామంలో ప్రాథమిక పాఠశాల లో 5వ తరగతి పూర్తి చేసుకుని ఉన్నత విద్యా చదువుకోవడానికి కులధృవీకరణ ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరం ప్రవేటు చదువులు చదువుకోవడం ఆర్థిక స్తోమత లేకపోవడం వలన చదువుకు దూరం అవుతున్నారు ఇప్పటికైన స్పందించి కొండకుమర్ల లను ఎస్టీ జాబితా లో చేర్చి విద్య వైద్యం సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని చెప్పి గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగి రామన్న సిపిఎం మండలకార్యదర్శి కె.రామారావు ఈ సందర్భంగా డిమాండ్ చేసారు

# వివాహిత ఆత్మహత్య

విశాఖపట్నంజూలై 10, (న్యూస్ పల్స్)ఓ తల్లి తొందరపాటు చర్యకి రెండు నిండు ప్రాణాలు బలైపోయాయి. కుటుం బంలో గొడవలు జరుగుతున్నాయని ఆవేశంలో నిర్ణయం తీసుకుంది. రెండేళ్ల కొడుకుతో సహా నాలుగంతస్తుల భవనం పైనుంచి దూకేసింది. ఈ విషాద ఘటన విశాఖ నగరంలో చోటుచేసుకుంది. గాజువాక పరిధిలోని చుక్కవానిపాలెంలో నివాసముంటున్న జయంతి బెహరా కుటుంబ కలహాలతో తీవ్ర మనస్థాపానికి గురైంది. ఆవేశంలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయిం చుకుని కొడుకు రోనిత్ బెహరాతో సహా బిల్డింగ్ పైనుంచి అమాంతం దూకేసింది. తీవ్రగాయాలపాలైన తల్లీ కొడుకులను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. సమాచారం అందు కున్న గాజువాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శిరీషను యువత ఆదర్శంగా తీసుకోవాలి

## నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్

నెల్లూరు శిరీషను యువత ఆదర్శంగా తీసుకోవాలని నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్ మహేందర్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లాకు చెందిన బండి శిరీష, అమెరికా నుంచి అంతరిక్షంలోకి వెళుతున్న సందర్భంగా శనివారం గాంధీనగర్లోని సేవాసదన్లో అభినందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ దూసుకెళు న్నారు అని అన్నారు. యువత తమ లక్ష్య సాధనకు శిరీషను ఆదర్శవంతంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాశ్ మాట్లాడుతూ గతంలో భారతదేశం నుండి కల్పనా చావ్లా, సునీతా విలియమ్స్ అంతరిక్షంలోకి వెళ్లారని, ఆంధ్రరాష్ట్రానికి చెందిన శిరీష వెళ్లడం అందరికీ గర్వకారణమన్నారు .అన్ని రంగాల్లో విజయ కేతనం ఎగరేస్తున్న మహిళలు ముందుముందు దేశాభివృద్ధికి కావాల్సిన సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .రాజకీయ, విద్యా ,వైద్య రంగాలతొ పాటు శాస్త్రవేత్తలగా స్త్రీలు రాణించడం శుభసూచకమన్నారు .న్యూనతా భావానికి లోను కాకుండా మహిళలు ప్రతి రంగంలో ముందుకు దూసుకుపోవాలని ఆయన కోరారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శిరీషకు అభినందనలు తెలియజేశారు.అతిథులకు అల్లూరి సీతారామరాజు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు రమాదేవి జ్ఞాపికలు అందజేశారు .ఈ కార్యక్రమాల్లో పీ.ఎం.పీ. అసోసియేషన్ అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. రసూల్ సేవా సంస్థ నిర్వాహకురాలు. మాధవి, స్టేట్ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అధ్యక్ష కార్యదర్శులు. సర్వేపల్లి రామ్మూర్తి, హనోక్, రచయితల సంఘం కోశాధికారి. రాఘవేంద్ర శేఖర్, వసుజ్యోతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.జె వసుంధర, మహిళా పోలీస్. షాహీన, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, నారాయణ, మన్సూర్, సోను, గీత, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల నేత స్థాన్ స్వామి మృతిపై న్యాయవిచారణ జరిపించాలి

ముమ్మిడివరంజూలై 10, (న్యూస్ పల్స్) తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం లో ప్రజా సంఘాలు, జర్నలిస్ట్ సంఘా లు,విద్యార్థి సంఘాలు ప్రతినిధులు హక్కుల నేత స్థాన్ స్వామి మరణంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేత న్యాయ విచారణ జరిపించాలని నినాదాలతో డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక సమైక్యాంధ్ర శిబిరం వద్ద నుండి స్థాన్ స్వామి మృతి ప్రభుత్వ హత్యగా భావిస్తున్నామని నాయకులు ఆరోపిం చారు. భీమా కోరేగావ్ ఘటనలో నిరాధారం లేని కేసుల్లో ప్రభుత్వం ఇరికించి జైలుకు పంపిందని నేతలు ఆరోపించారు. బెయిలు రాకుండా వైద్యం అందించకుండా ప్రభుత్వం కుట్ర పన్నిందని నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మతతత్వద్వారని తో వ్యవహరి స్తుందని, భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని,ప్రజా సంఘాలు హెచ్చరించాయి. అనంతరం స్థానిక తాసిల్దార్ ఎస్ పోతురాజు కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.

# రమణ హామీా... ఏంటీ



కరీంనగర్, జూలై 10, (న్యూస్ పల్స్)లంగాణ టీడీపీ అధ్యక్ష పదవికి ఎల్.రమణ శుక్రవారం రాజీనామా చేసిన విషయం తెల్సిందే. రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు పంపారు. ఇక నిన్న సీఎం కేసీఆర్ ను కలిసిన రమణ త్వరలోనే టీఆర్ఎస్‌లో చేరనున్నారు. మరో మూడు, నాలుగు రోజుల్లో తెలంగాణ భవన్‌లో కేసీఆర్ సమక్షంలో ఆయన టీఆర్ఎస్‌లో చేరనున్నట్లు సమాచారం.ఎల్.రమణ టీఆర్ఎస్‌లోకి చేరడం దాదాపు ఖరారు కావడంతో ఆయనకు పార్టీలో ఎలాంటి స్థానం దక్కుతుందనే అంశంపై చర్చ నడుస్తుంది. అయితే ప్రధానంగా రెండు ఊహాగానాలు తెలంగాణ రాజకీయాల్లో బలంగా వినిపిస్తున్నాయి . త్వరలోనే జరగనున్న హుజురాబాద్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థిగా ఎల్.రమణను బరిలోకి దింపే యోచనలో టీఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికలో టీఆర్ఎస్ గెలిస్తే రమణ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెడుతారు. ఒక వేళ ఓటమి పాలైతే? త్వరలో ఖాళీ కానున్న ఆరు ఎమ్మెల్యేల కోటా, ఒక గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని రమణకు ఇచ్చి మండలికి పంపుతారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఎల్. రమణ కూడా మాజీ మంత్రి ఈటల రాజేందర్ సామాజిక వర్గం కావడం కూడా ఆయనకు కలిసొచ్చే అంశంగా అందరూ భావిస్తున్నారు. ఇటీవల హుజురాబాద్ నేత కులస్తులను సర్వే చేసిన టీం షాకింగ్ విషయాలు చెప్పిందట. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చేనేత కులస్తులందరూ ఈటల రాజేందర్ వైపే ఉన్నారని, వారంతా టీఆర్ఎస్ పార్టీపై తీవ్ర కోపంతో ఉన్నారని ఆ సర్వే బృందం తెలియజేసిందని ప్రచారం జరుగుతోంది. హుజురాబాద్ నియోజకవర్గంలో చేనేత కులస్తులవి దాదాపు 30 వేల ఓట్ల వరకు ఉంటాయి. ఎల్. రమణ కూడా చేనేత వర్గానికి సంబంధించిన వ్యక్తి కావడంతో అతడిని బరిలో నిలపడం ద్వారా ఆ సామాజిక వర్గం వారిని ప్రసన్నం చేసుకునేందుకు వీలుంటుందని గులాబీ నేతలు భావిస్తున్నారట. ఇలా ఎలా చూసినా? ఎల్. రమణ చేరిక టీఆర్ఎస్ కు ఉ పయోగపడుతుందని వారు నమ్ముతున్నారు. అంతే కాకుండా ఈటల రాజేందర్ కు బీజేపీ దూకుడు కు కళ్లెం వేయాలని పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది.

శని విరిగిపోయింది

మరో వైపు టిడిపిపార్టీని వీడి.. అధికార టీఆర్ఎస్ పార్టీలో ఎల్. రమణ చేరడంపై టిటిడిపి స్పందించింది. టిటిడిపి ఇంచార్జ్ నాయుడు దీనిపై మాట్లాడుతూ.. టిడిపి అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన ఎల్. రమణకు టపాకాయలు కాల్చుతూ మా పార్టీ నేతలు వీడ్కోలు పలికారని పేర్కొన్నారు. ఎల్. రమణను కాకుండా.. ఐరన్ లెగ్ రమణను కేసీఆర్ తన..పార్టీలో చేర్చుకున్నాడని ఎద్దేవా చేశారు.ఏడేళ్లుగా టిడిపికి పట్టిన శని నేటితో వదిలిపోయిందన్నారు. రమణ వెళ్లిపోయినందుకు టిడిపి శ్రేణులు ఉత్సవాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. నూతన నాయకత్వంలో భవిష్యత్తులో పార్టీ మరింత బలోపేతం అవుతుందని.. రమణ వెళ్లిపోవడం తెలంగాణ తెలుగుదేశం పార్టీకి శుభసూచకమని స్పష్టం చేశారు. కాగా కాగా టీటీడీపీ అధ్యక్షుడిగా ఉన్న ఎల్ రమణ ఇవాళ ఆ పార్టీకి రాజీనామా చేశారు.తన రాజీనామా లేఖను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడికి పంపారు.

# వై ఎస్ ఆర్ సి పి రూరల్ కార్యాలయం ప్రారంభం

రాజమండ్రి జూలై 10, (న్యూస్ పల్స్)సమిష్టి కృషితోనే త్వరలో జరగబోయే రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించి వైఎస్ఆర్సిపి జెండా ఎగర వేద్దామని పార్టీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కొయ్యే మోషన్ రాజు అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్లోని చందన గార్డెన్స్ ఏర్పాటుచేసిన వైఎస్ఆర్సిపి రూరల్ నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని ఆయన, మరియు మాజీ కోఆర్డినేటర్ ఆకుల వీర్రాజు ప్రారంభించారు. ఎమ్మెఎల్సీ మోషన్ రాజు మాట్లాడుతూ అందరూ సమిష్టిగా రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతు దినోత్సవం సందర్భంగా కడియం మండలానికి చెందిన రైతులు ను కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పార్టీ, నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు నగర అధ్యక్షుడు శ్రీనివాస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు గిరజాల బాబు, జిల్లా అధికార ప్రతినిధి కానాబోయేన సాగర్, రాష్ట్ర కార్యదర్శి లు, అధ్యక్షులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం దొంగలు ఏవరు

## డీలర్లా లేక యమ్ డీయూలా

నంద్యాల జూలై 10,( విభారె) నంద్యాల డివిజన్ పరిధిలో ప్రతి రోజూ ఏదో ఒక చోట రేషన్ బియ్యం పట్టుకోవడం జరుగుతోంది. ఎవరు దొంగలో అర్థం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో రేషన్ బియ్యం ఒక్కటి. రేషన్ కార్డు దారులకు ఇబ్బందులు పడుతున్నారని వారి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. డీలర్ల ను స్టాక్ట్ గా పరిగణలోనికి తీసుకొంది. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రతి రోజూ ఏదో ఒక చోట బియ్యం పోలీసులు మాత్రమే పట్టుకొంటున్నారు నంద్యాల చెరువు కట్ట వద్ద లారీ లో తరలి పోతున్న 70 క్వింటాళ్ల బియ్యం పోలీసులు పట్టుకున్నారు . అస్సలు రెవెన్యూ అధికారులు ఈ మధ్య కాలంలో ఎక్కడ కూడా బియ్యం పట్టుకున్న దాఖలు కనిపించడం లేదు.అక్రమ రేషన్ బియ్యం మీద ఒక్కపుడు రెవెన్యూ అధికారులు కేసుల మీద కేసులు రాచేవారు . ఇప్పుడు ఎందుకు రెవెన్యూ డిపార్టుమెంటు వారు పట్టించుకోవడం లేదు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేయడం అటో నో లారీలను వారి స్టేషన్ వద్ద ఉంచుకోవడము. బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించడం. అంతే వారి పని వారిది . ఈ బియ్యం ఎక్కడ నుంచి వస్తున్నాయి అని పూర్తి దర్యాప్తు చేసే నాథుడే కరువయ్యారు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. డివిజన్ పరిధిలో సగం మంది డీలర్లు వారి వారి షాపు వద్ద పంపిణీ చేస్తున్నారు. కార్డు దారులకు తక్కువ తూకం వేసి మిగిలిన బియ్యాన్ని వ్యాపారులకు అమ్ముకున్నారనేది ప్రధాన ఆరోపణలు వినిపిస్తున్నాయి . లేక యమ్ డీ యమ్ లు కార్డు దారులకు బియ్యం తక్కువ తూకం వేసి మిగిలిన బియ్యాన్ని అక్రమంగా వ్యాపారులకు అమ్మకాలు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు . లేక కార్డు దారులు బియ్యం నచ్చక వ్యాపారులకు అమ్ముతున్నారని కొందరి వాదన. ఏది ఏమైనా నంద్యాల డివిజన్ లో బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా మారింది అని పలువురు అంటున్నారు. ఈ విషయాన్నికొస్తే అంతో ఇంతో కర్నూలు నుంచి వచ్చిన విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తున్నారే తప్ప. రెవిన్యూ అధికారులు ఈ మధ్య కాలంలో ఎక్కడ పట్టుకున్న ధాఖలు కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

# ఖాళీ పోస్టులన్నీ భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వాలి

## ఏపీ ఎమ్మిగనూరు ఉద్యోగాల పోరాట కమిటి డిమాండ్

ఎమ్మిగనూరు జూలై 10, ( విభారె) )పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి కన్వీనర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివైఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్, పి.డి.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ, టిఎన్ఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ, పి.డి.ఎస్.యు, ఏపీ ఎస్ ఎఫ్, ఆర్ ఏ విఎఫ్, ఆర్ యుఎస్ ఎఫ్, రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ×సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ కలిపి ఒకే నోటిఫికేషన్లో విడుదల చేస్తామని ఈరోజు రెండు సంవత్సరాల కాలంలో కేవలం 10143 ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ మాత్రమే ప్రకటించారు.పీజీలు పీహెచ్ డీలు డిగ్రీలు చదువుకొని ఎస్సై కానిస్టేబుల్ గ్రూప్,డిఎస్ సి కోసం లక్షల మంది ప్రిపేర్ అవుతుంటే 36,450 డీఎస్సీ ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ ప్రకటించడం అంటే నిరుద్యోగులను నట్టేట ముంచటం అని ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 40 వేల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే శాంతియుతంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలు సదస్సులు నిర్వహించి ఆయన ప్రభుత్వం దిగిరాకపోతే లక్షలాది మంది నిరుద్యోగులతో నిర్వహిస్తాం.చదువుకొని ఉద్యోగాలు లేక అర్థాకలితో కోచింగ్ సెంటర్లు స్టడీ హాల్స్ చూట్టు సంవత్సరాల తరబడి తిరుగుతుంటే ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేసిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా యస్ పీ కి వీడ్కోలు పలికిన పలువురు ప్రముఖులు

కర్నూలు కర్నూలు జిల్లాలో శనివారము నాడు బదిలీ పై వెళుతున్న జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి కు జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో పోలీసులు గౌరవందనం చేసి, చప్పట్లతో ఆత్మీయ వీడ్కోలు పలికారు. పలువురు పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. అయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ గౌతమిసాలి ఐపియస్ , కమాండెంట్ లు రామ్మోహన్ రావు, చంద్రమోళి, రిటైర్డ్ ఎస్పీ (ఎఆర్) శ్రీ ఐ. వెంకటేష్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ ఎమ్.కె రాధాకృష్ణ, డిఎస్పీలు మహేశ్వరరెడ్డి, వెంకట్రామయ్య, మహేష్, వెంకటాద్రి, రమణ, యుగంధర్ బాబు, రామాంజినాయక్ , శ్రీనివాసులు, మహబూబ్ భాషా, ఇలియాజ్ భాషా, రవీంద్రా రెడ్డి, డిపిఓ ఎఓ సురేష్ బాబు, ఎస్పీ గారి పిఎ నాగరాజు ఆర్ ఐలు, ఎ ఆర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మంత్రి అనిల్ కు నిరుద్యోగ సమస్యలపై ఏబీవీపీ వినతి

నెల్లూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖ మం అనిల్ కుమార్ యాదవ్ కు స్థానిక నిరుద్యోగుల సమస్యలపై ఏబీవీపీ నాయకులు శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మంత్రి నివాసంలో ఏబీవీపీ నేతలు పలు సమస్యలను మంత్రి అనిల్ దృష్టికి తీసుకెళ్లారు. నెల్లూరు నగర శాఖ ఆద్వర్యంలో నెల్లూరు నగర శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ ని కలిసి నిరుద్యోగుల సమస్యలు, సమగ్రమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేసేలా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించారు. అన్న వస్తే జాబ్ వస్తుందని ఆశించిన నిరుద్యోగ యువతకు ఎదురుచూపులే మిగిలాయి అని తమ ఆవేదన వ్యక్తపరిచారు.

# తేనెతుట్టెను ఎలా వదిలించుకోవాలి



మనింటి దగ్గర తేనెతుట్టెను చూసినప్పుడు, దాన్ని వెంటనే తీసేయాలని ప్రయత్నిస్తాం, ఎందుకంటే తేనెటీగలు మన చుట్టూ ఉండటం అపాయకరం. కాకపోతే మనం గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే తేనెటీగలు వాతావరణంలో బ్యాలెన్స్ కి, మొక్కల పరాగ సంపర్కానికి, ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. మనం రోజూ తినే కాయగూరలు, పళ్ళు తేనెటీగల కారణంగానే తయారవుతాయి. మీరు ఈ కింది చిట్కాలని ఉపయోగించి తేనెటీగలను చంపకుండా తేనెతుట్టెను తీసేయువచ్చు.తేనెతుట్టెను అలా వదిలేయకండి,ఎందుకంటే అలా వదిలేస్తే కొద్దిసేపట్లో మీ ఇంటి ముందు మొత్తం తేనెటీగల ఇల్లుగా మారిపోతుంది.అది మీ కుటుంబానికి, పెంపుడు జంతువులకే కాదు, పక్కింటి వాళ్ళకి కూడా చాలా హానికరం.ఇది వినటానికి చాలా భయంగా అన్పిస్తుంది. కానీ కొన్ని విషయాలను గమనిస్తూ, కొన్ని పద్ధతులు పాటిస్తే తేనెటీగలను చంపకుండా తేనెతుట్టెను సులభంగా తొలగించవచ్చు.ముందు తేనెతుట్టె ఎక్కడుందో సరిగ్గా వెతకండిముందు తేనెతుట్టె ఎక్కడుందో సరిగ్గా వెతకండిమీరు సులభంగానే మీ చుట్టుపక్కల తేనెతుట్టె ఎక్కడుందో కనిపెట్టవచ్చు. మీ ఇంట్లో ఒకటో లేదా రెండు తేనెటీగలు కన్పిస్తే,చుట్టుపక్కల ఎక్కడో దగ్గర్లోనే తేనెతుట్టె కూడా ఉంటుంది. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తేనెతుట్టెను తీసేయటం చాలా ముఖ్యం. కావాల్సిన పనిముట్లను అమర్చుకుని తేనెటీగలను వెతకండి,చంపొద్దు.తేనెటీగల సంరక్షకుడి సాయం తీసుకోండితేనెటీగల సంరక్షకుడి సాయం తీసుకోండిస్థానికంగా తేనెటీగలను పట్టుకొని వ్యాపారానికి వాడే సంరక్షకుల సాయం తీసుకోండి. ఈ సర్వీసు మీకు ప్రొఫెషనల్ పెస్ట్ కంట్రోల్ కంపెనీల ద్వారా దొరుకుతుంది. తేనెటీగల కీపర్ తేనెటీగలను చంపకుండా వాటిని తీసేసి పరాగ సంపర్కానికి, తేనెకోసం, మైనం కోసం వాడతారు. చాలామటుకు వివిధ కంపెనీలు తేనెతుట్టెలను ఉచితంగానే తొలగిస్తాయి, అందుకని మీకు తేనెతుట్టె కన్పిస్తే వెంటనే స్థానిక లిస్టింగ్స్ చెక్ చేయండి.తేనెటీగలకి పొగపెట్టండితేనెటీగలకి పొగపెట్టండితేనెతుట్టెల నుండి తేనెటీగలను బయటకి తొలగించటానికి మనం పొగ, అగరుబత్తిని వాడవచ్చు. వీటిని సాధారణంగా తేనెను కలెక్ట్ చేయాలనుకున్నప్పుడు తేనెతుట్టెలపై వాడతారు. పొగ,అగరుబత్తి వాడితే తేనెటీగలు నెమ్మదిగా తేనెతుట్టెను ఖాళీ చేస్తాయి. ఒకసారి తేనెతుట్టె ఖాళీ అయిందంటే, నెమ్మదిగా దాన్ని తొలగించవచ్చు. తేనెను పోగేసి, ఇంకా ఏమన్నా మిగిలితే కడిగేస్తే మళ్ళీ తేనెటీగలు ఆ ప్రదేశానికి ఆకర్షించబడవు.తేనెతుట్టె కింద రాత్రిపూట కాగితం లేదా కట్టెను కాల్చి పెట్టండితేనెతుట్టె కింద రాత్రిపూట కాగితం లేదా కట్టెను కాల్చి పెట్టండిమీరుండే చోట తేనెతుట్టె కన్పిస్తే,మీరు సాయంత్రం లేదా రాత్రిపూట దాని కింద కాగితం లేదా కట్టె ముక్కను కాల్చి పెడితే తేనెటీగలు పారిపోతాయి.తేనెటీగలు వాటి ఇంటికి చేరేసమయానికి పూర్తిగా డ్రస్ చేసుకుని వెళ్ళి కాల్చేసిరండి. తేనెటీగలకి దాక్కునే ప్రదేశాలు వదలకండి, లేకపోతే తప్పించేసుకుని మళ్ళీ వచ్చేస్తాయి.తేనెటీగలని ఆకర్షించే వస్తువులను తీసేయండితేనెటీగలని ఆకర్షించే వస్తువులను తీసేయండితేనెటీగలు నీళ్ళు లీకవుతున్న ట్యాంకులు, తెరచివున్న ఫౌంటేన్లకి ఎక్కువ ఆకర్షించబడతాయి. అందుకని తేనెటీగలు ఎక్కువ ఆకర్షించబడే ప్రదేశాలను, వస్తువులను తీసేయండి. తేనెటీగలను ఒక్కరోజు కూడా సౌకర్యవంతంగా ఉండేట్లు చూడద్దు లేకపొతే అవి ఎప్పటికీ అక్కడనుంచి కదలవు.

# భారత్-శ్రీలంక సిరీస్: ఐదు రోజులు వెనక్కి..!

న్యూఢిల్లీ: భారత్- శ్రీలంక మధ్య జరగాల్సిన పరిమిత ఓవర్ల సిరీస్లకు కరోనా సెగ తగిలింది. శ్రీలంక జట్టులో వరుసగా కరోనా కేసుల బయటపడుతుండటంతో వన్డే, టీ20 సిరీస్లను రీషెడ్యూల్ చేయాలని లంక క్రికెట్ బోర్డు నిర్ణయించినట్లు తెలుస్తోంది. షెడ్యూల్ ప్రకారం ఇరు జట్ల మధ్య జులై 13(మంగళవారం) తొలి వన్డే జరగాల్సి ఉంది. కానీ ఇటీవలే ఇంగ్లండ్ పర్యటనను ముగించుకొని వచ్చిన శ్రీలంక జట్టులో 48 గంటల్లోని ఇద్దరు వైరస్ బారిన పడినట్లు బయట పడింది. మొదట బ్యాటింగ్ కోచ్ గ్రాంట్ ఫ్లవర్ కరోనా బారిన పడగా.. శుక్రవారం ఆ టీమ్ డేటా అనలిస్ట్ జీటీ నిరోషన్కు పాజిటీవ్ అని తేలింది.దీంతో శ్రీలంక జట్టు క్వారంటైన్ పొడిగించాలని భావించిన ఆ దేశ క్రికెట్ బోర్డు.. వన్డే సిరీస్ను ఐదు రోజుల తర్వాత ప్రారంభించాలని భావిస్తోంది. దీంతో 13న జరగాల్సిన వన్డే సిరీస్ను 18వ తేదీ నుంచి జరపనున్నట్లు బీసీసీఐ సెక్రటరీ జైషా పీటీఐకు తెలిపారు. జులై 18వ తేదీన తొలి వన్డే, 20వ తేదీన రెండో వన్డే, 23వ తేదీఏన మూడో వన్డే జరుగనుంది. వాస్తవానికి జులై 13, 16, 18 తేదీల్లో మూడు వన్డేలు జరగాల్సి ఉంది. ఇక ముందస్తు షెడ్యూల్ ప్రకారం 21, 23, 25 తేదీల్లో మూడు టీ20ల సిరీస్ జరగాల్సి ఉండగా, దానిని 25,27,29 తేదీల్లో జరిపేందుకు దాదాపు షెడ్యూల్ ఖరారైంది.



# బాలీవుడ్ సౌత్ సినిమాల మధ్య ఉన్నలైన్ చెరిగి పోయినట్లేనా?





ఒకప్పుడు బాలీవుడ్ సినిమాలకు సౌత్ సినిమాలకు చాలా తేడాలు ఉండేవి. కాస్టింగ్ నుండి మొదలుకుని బడ్జెట్ వరకు ఎన్నో రకాలుగా అంతరం ఉండేది. బాలీవుడ్ సినిమా అంటే దేశ వ్యాప్తంగా చూసే సినిమా అని ప్రాంతీయ భా సినిమా అంటే ఒక రాష్ట్రం వరకు చూసే సినిమా అనే అభిప్రాయం ఉండేది. కాని ఇప్పుడు ఆ అంతరం కనిపించడం లేదు. సౌత్ సినిమాలు బాలీవుడ్ లో దుమ్ము రేపేలా కలెక్షన్స్ వసూళ్లు సాధిస్తున్నాయి. గతంలో కొన్ని సినిమాలు బాలీవుడ్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించినా రోబో తో సౌత్ సినిమాల సందడి అక్కడ మొదలు అయ్యింది. బాహుబలి సినిమా తర్వాత సౌత్ సినిమాలు అంటే బాలీవుడ్ లో ఒక క్రేజ్ ఏర్పడింది. అందుకే బాహుబలి నుండి మొదలుకుని ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు సౌత్ నుండి బాలీవుడ్ వెళ్లి సక్సెస్ అవుతున్నాయి. కేవలం తెలుగు సినిమా లు మాత్రమే కాకుండా కన్నడ సినిమా కేజీఎఫ్ ఇంకా కొన్ని సినిమాలు కూడా భారీ విజయాలను ఉత్తరాదిన దక్కించుకున్నాయి.ప్రస్తుతం సౌత్ లో రూపొందుతున్న సినిమాల్లో పెద్ద సినిమాలు అన్ని కూడా బాలీవుడ్ లో కూడా ఆసక్తిని రేకెత్తిస్తున్న విషయం తెల్సిందే. రాధే శ్యామ్ మొదలుకుని కేజీఎఫ్ 2 వరకు బాలీవుడ్ లో భారీ బిజినెస్ ను చేస్తున్నాయి. బాలీవుడ్ లో సౌత్ డబ్బింగ్ సినిమాలకు మరియు రీమేక్ సినిమా లకు ఉన్నంత క్రేజ్ హిందీలో రూపొందుతున్న సినిమాలకు కూడా లేదు అంటే అతిశయోక్తి కాదు. కంటెంట్ తో పాటు మంచి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటున్న కారణంగా సౌత్ సినిమా లను యూట్యూబ్ లో కూడా తెగ చూస్తున్నారు. బాలీవుడ్ లో రూపొందుతున్న సినిమాలతో సమానమైన క్రేజ్ ను సౌత్ భాషల్లో రూపొందుతున్న సినిమాలు కూడా దక్కించుకుంటూ ఉన్నాయి కనుక ప్రతి సినిమాను కూడా పాన్ ఇండియా మూవీగా చేసేందుకు మేకర్స్ మరియు స్టార్ హీరోలు ప్రయత్నాలు చేస్తున్నారు.బాలీవుడ్ హీరోల సినిమాలు సౌత్ లో ఒకటి రెండు మాత్రమే నడుస్తాయి. కాని సౌత్ లో రూపొందుతున్న సినిమాలు మాత్రం ఎక్కువ శాతం హిందీలో డబ్బింగ్ అయ్యి విడుదల అవుతున్నాయి. గతంలో హిందీ మరియు ప్రాంతీయ భాషల సినిమాలకు మధ్య ఉన్న వ్యత్యాసం ఇప్పుడు కనిపించడం లేదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సౌత్ లో ప్రస్తుతం వరుసగా రూపొందుతున్న సినిమా లు అన్ని విడుదల అయితే ముందు ముందు బాలీవుడ్ సినిమాల కంటే కూడా ప్రేక్షకులు సౌత్ సినిమాల గురించి వెయిట్ చేసే రోజులు వస్తాయని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.పెద్ద ఎత్తున అంచనాలున్న ప్రభాస్ సినిమాలు మాత్రమే కాకుండా జక్కన్న సినిమాలు ఇతర హీరోల సినిమాలు కూడా ముందు ముందు బాలీవుడ్ లో వందల కోట్ల రూపాయల వసూళ్లను దక్కించుకోవడంతో పాటు ఖచ్చితంగా అక్కడ రికార్డుల వర్షం కురిపిస్తుందని అంటున్నారు. బాలీవుడ్ కు సౌత్ సినిమాలకు ఉన్న అంతరం ఇప్పటికే దాదాపుగా కనుమరుగు అయ్యింది. చిన్న సినిమాలు సహా ముందు ముందు హిందీలో కూడా డబ్ అవ్వడం మనం చూడబోతున్నాం అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. యూనివర్శిల్ సబ్జెక్ట్ లను తీసుకోవడం వల్ల ప్రేక్షకులను ఆకర్షించేందుకు మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే పద్దతి ముందు ముందు కూడా కొనసాగాలని ఆశ వ్యక్తం చేస్తున్నారు.

# 'కహానీ' చెబుతున్న.. హీరోయిన్లు హీరోలు!

"అనగనగా ఒక రాజు.. ఆ రాజుకు ఏడుగురు కొడుకులు.. వాళ్లంతా వేటకెళ్లీ..." అని కథలు చెప్పేందుకు సిద్ధమయ్యారు సినిమా హీరోయిన్లు హీరోలు. అయితే.. వాళ్లు మన తెలుగు నటీనటులు కాదు. హాలీవుడ్ స్టార్స్. వాళ్లేంటీ..? కథలు చెప్పడమేంటీ? అనుకుంటున్నారా?.. ఆ వివరాలేంటో చూడండి.ఓ ముప్పై ఏళ్లు వెనక్కిపోతే.. సాయంత్రం వేళ అందరి ఇళ్లలోనూ వృద్ధులు పిల్లలకు కథలు చెప్పేవారు. పడుకునే ముందు ఖచ్చితంగా స్టోరీ చెప్పాల్సిందే. లేదంటే.. పిల్లలు నిద్రపోయేవారు కాదు. ఆ విధంగా చెప్పే కథల ద్వారా వాళ్లకు కాలక్షేపంతోపాటు మంచి అవగాహన కూడా ఏర్పడేది. కానీ.. ఆ తర్వాత పరిస్థితులు మొత్తం మారిపోయాయి.ప్రధానంగా టీవీలు ఇళ్లలోకి వచ్చేసిన తర్వాత.. కథలు చెప్పడం అనేది దాదాపుగా కనుమరుగైపోయింది. మనదగ్గరే కాదు.. ప్రపంచం మొత్తం ఇదే పరిస్థితి. సాయంత్రం ఆరు ఏడు గంటలు కాగానే.. పూతరేకులు ఇస్తారాకులు మొగిలి రేకులు అంటూ.. సీరియళ్లు చూడడం మొదలు పెట్టారు. దాంతో.. పిల్లల్లో జిజ్ఞాస రేకెత్తించే కథలు వారికి అందకుండాపోయాయి. ఇక ఈ పరిస్థితి ఎవ్వరూ మార్చలేని స్థాయికి వచ్చేసింది.అయితే.. టెక్నాలజీని ఉపయోగించుకుంటూనే.. పిల్లలకు కథలు చెప్పించాలనే వినూత్నమైన ఆలోచన చేసింది ఓ ఆన్ లైన్ వెబ్ సైట్. దాని పేరు 'ఆడిబుల్ డాట్ ఇన్'. అయితే.. ఎవరో సాధారణ వ్యక్తులు చెబితే ఎవరు వింటారు? అనుకుందో ఏమో.. సినిమా స్టార్లను రంగంలోకి దింపింది. ఇందులో టైటానిక్ బ్యూటీ కేట్ విన్ స్లెట్ స్కార్లెట్ మోహాన్సన్ రేచల్ మెక్ యాడమ్స్ హ్యాలారీ ఉన్నారు. మరి మీరు కూడా ఈ కథలు వినాలంటే.. జస్ట్ లాగిన్ టూ 'ఆడిబుల్ డాట్ ఇన్'.




# ఒకప్పుడు ఎంత ఖాళీ ఉందో ఇప్పుడు అంత బిజీ అయ్యింది



దివి పేరు బిగ్ బాస్ సీజన్ 4 కు ముందు వరకు పెద్దగా ఎవరికి తెలియదు. కొన్ని సినిమాల్లో కనిపించినా కనీసం నోటీస్ చేసేంత స్క్రీన్ టైమ్ కూడా ఆమెకు లభించలేదు. ఇక ఆమె కనీసం డైలాగ్ ఆర్టిస్టుగా కూడా గుర్తింపు దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. అలాంటి దివి సోషల్ మీడియాలో కాస్త హడావుడి చేస్తూ అందరిని ఆకట్టుకుంటూ ఉంది. బిగ్ బాస్ లో ఉన్నది కొన్నాళ్లే అయినా కూడా దివికి మంచి రెస్పాన్స్ దక్కింది. ఫినాలే ఎపిసోడ్ రోజు చిరంజీవి మాట్లాడుతూ తన సినిమాలో ఆఫర్ ఇస్తానంటూ ప్రకటించిన విషయం తెల్సిందే.చిరంజీవి వంటి స్టార్ ఆమె అందంను పొగడటం తో పాటు ఆమె కు ఆఫర్ ను ఇచ్చేందుకు సిద్దం అయ్యాడు అంటే ఆమె రేంజ్ ఏ స్థాయిలో పెరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. అనుకున్నట్లుగానే దివి రేంజ్ ఒక్కసారిగా పెరిగింది. ఒకప్పుడు సినిమాల్లో ఆఫర్ కోసం ఏకంగా వంద ఆడిషన్స్ కు వెళ్లిన దివి ఎన్నో చోట్ల నో అనిపించుకుందట. కొన్ని చోట్ల పిలిచి మరీ అవమానించారట. అలాంటి పరిస్థితి నుండి ఇప్పుడు కనీసం తీరిక లేకుండా బిజీ అయ్యింది. వెబ్ సిరీస్ లు.. సినిమాలు.. ప్రైవేట్ సాంగ్స్.. కమర్షియల్ యాడ్స్.. సోషల్ మీడియా ఫొటో షూట్స్.. ఇంటర్వ్యూలు.. టీవీ షో లు ఇలా ఎన్నో రకాలుగా బిజీ బిజీగా దివి ఉంది.అప్పుడు వారంలో ఒక్క రోజు అవకాశం వస్తే గొప్ప విషయంగా భావించే దివి ఇప్పుడు కనీసం వారంలో ఒక్క రోజు కూడా తిరిక లేనంత బిజీ అయ్యింది అంటే ఆమె రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. బిగ్ బాస్ ఆమె జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆమె ను ఒక్కసారిగా స్టార్ ను చేయడం తో పాటు లక్ ను తెచ్చి పెట్టింది. చిరంజీవితో మూడు నెలల్లో సినిమా ను చేయబోతున్నట్లుగా దివి ఇటీవల చెప్పుకొచ్చింది. చిరంజీవి తో కలిసి నటించబోతున్న ఆ సందర్బం కోసం వెయిట్ చేస్తున్న దివి ఆ తర్వాత మరింతగా పెద్ద ఆఫర్లు హీరోయిన్ గా పెద్ద సినిమాల్లో ఛాన్స్ లను దక్కించుకుంటుందేమో చూడాలి.సోషల్ మీడియాలో అత్యధికంగా ఫాలోయింగ్ ను దక్కించుకోవడంతో పాటు ఎక్కువ చర్చ జరిగినందుకు గాను ఈ ఏడాదికి గాను మోస్ట్ డిజైరబుల్ సెలబ్రెటీగా దివి నిలిచిన విషయం తెల్సిందే. ఆ ఘనతతో ఈమెకు ఫాలోయింగ్ మరియు పాపులారిటీ మరింతగా పెరిగింది. ముందు ముందు దివి ఒక మంచి కమర్షియల్ హీరోయిన్ గా పేరు దక్కించుకోవడం ఖాయం అంటూ అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

# నీ జీవితంలో సినిమా తీయలేవు అన్నారు: ప్రభాస్ దర్శకుడు

నీలో టాలెంట్ ఎంతైనా ఉండనీగాక.. అది జనాలకు తెలిసినప్పుడే దానికి విలువ. దాన్ని నిరూపించుకోవాలంటే ఒక వేదిక కావాలి. ఉద్యోగం ఇతరత్రా విషయాల్లోనే అకాశం దక్కించుకోవడం కష్టం. అలాంటిది.. సినిమా వంటి రంగంలో అంటే.. అంతకు మించి! గాడ్ ఫాదర్ లాంటి వారు ఉంటే తప్ప.. సాధారణ జనాలకు అడుగు పెట్టడం కూడా సాధ్యం కాదు. అయితే.. కొందరు అసాధ్యులు మాత్రం ఎన్నోకష్టనష్టాలను అధిగమించి అవమానాలను భరించి అక్కడే ఉండి తుదకు సాధిస్తారు. అలాంటి వారిలో ఒకరు యువ దర్శకుడు సుజీత్.కేవలం 23 ఏళ్ళ వయసులో శర్వానంద్ తో 'రన్ రాజా రన్' అనే చిత్రాన్ని తీసి ఇండస్ట్రీ చూపును తనవైపు తిప్పుకున్నాడు. ఆ తర్వాత ఏకంగా రెబల్ స్టార్ ప్రభాస్ తో.. అది కూడా బాహుబలి వంటి చిత్రం తర్వాత సినిమా తీసే ఛాన్స్ కొట్టేసి.. అందరిచేతా నోరెళ్లబెట్టించాడు. యంగ్ రెబల్ స్టార్ తో 'సాహో' తీసి ఔరా అనిపించాడు. ఈ చిత్రం తెలుగులో డివైడ్ టాక్ వచ్చినప్పటికీ.. బాక్సాఫీస్ వద్ద మాత్రం వరల్డ్ వైడ్ గా రూ.433 కోట్లు కలెక్ట్ చేసింది.ఛార్టర్డ్ అకౌంటెంట్ చదువు చదివి సినిమాలపై మోజుతో ఇండస్ట్రీకి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు సుజీత్. ఆలోచన సరే.. అవకాశం అంత ఈజీగా వస్తుందా? ఇండస్ట్రీలో అడుగు పెట్టిన తర్వాతగానీ మనోడికి అర్థంకాలేదు. ఈ పరిస్థితుల్లో వెనుదిరిగేవారు ఎందరో. కానీ.. ముందుకే వెళ్తారు కొందరు. వారిలో సుజీత్ ఉన్నాడు. చాలా ప్రయత్నాలు చేశాడు. అడుగడుగునా అవమానాలు ఎదుర్కొన్నాడు.ఈ వివరాలన్నీ.. 'ఈటీవీ ప్లస్' లో ప్రసారమవుతున్న 'నీకు మాత్రమే చెప్తా' అనే షోలో వెల్లడించాడు సుజీత్. ఈ ఎపిసోడ్ నెక్స్ట్ వీక్ ప్రసారం కాబోతోంది. ఇందులో హోస్ట్ గా తరుణ్ భాస్కర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా సుజీత్ తన జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలను షేర్ చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ప్రోమో చక్కర్లు కొడుతోంది. ఇందులో.. తరుణ్ భాస్కర్ 'సినీ పరిశ్రమలో అవమానాన్ని భరించారా?' అని అడిగినప్పుడు సుజీత్ సమాధానమిస్తూ.. " కెరీర్ ప్రారంభంలో నువ్వు ఎప్పటికీ దర్శకుడిని కాలేవు అని ఒక నిర్మాత నన్ను సవాలు చేశాడు. సినిమాకు దర్శకత్వం వహించడం అంత తేలికైన పని కాదు. మంచి సినిమా తీసే టాలెంట్ నీకు లేదు" అని అన్నటు చెప్పాడు సుజీత్.అయితే.. ఆ మాటలు తనను బాధించలేదని ఇంకా.. ప్రేరేపించాయని ఛాలెంజ్ ను స్వీకరించడానికి ప్రోత్సహించాయని చెప్పాడు. అయితే.. 'రన్ రాజా రన్' సినిమా తీసిన తర్వాత.. అదే నిర్మాత సుజీత్ కు ఫోన్ చేశాడట. ఒకసారి కలవాలని చెప్పి ఇంటికి రమ్మన్నాడట. దానికి సుజీత్..'సర్ చాలా బిజీగా ఉన్నాడు ఇప్పుడు కలవడం కుదరదు' అని ఫోన్ పెట్టేశాడట సుజీత్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190